ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్
సంప్రదించండి
9010972526

సోమవారం | 16-03- 2026 సంపుటి: 16, సంచిక: 341 పేజీలు: 8, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

## 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలి

హైదరాబాద్, మార్చి 15 : అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆర్భాటంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ సర్కారు వైఫల్యంపై చర్చకు పట్టుబట్టాలని బీజేఎల్పీ సమావేశం నిర్ణయించింది. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేయనున్నది. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో పేదల ఇళ్ల కూల్చివేతపైనా చర్చించాలని కోరాలని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అధ్యక్షతన జరిగిన బీజేఎల్పీ సమావేశం అభిప్రాయపడింది. సమావేశానికి హాజరైన బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, మండలిలో బీజేపీ నేత ఎ.వి.ఎన్.రెడ్డి, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.



## రంగనాథ్‌పై పరువు నష్టం

# దావా వేస్తా



- మూసి ప్రక్షాళన పేరుతో ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం
- ప్రభుత్వం గ్రాఫిక్స్ డిజైనర్‌లా, కంటెంట్ క్రియేటర్‌లా?
- మూసీ బాధితుల పక్షాన పోరాటం ఆగదు : కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, మార్చి 5 (ప్రజా కలం ప్రతినిధి)

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై పరువునష్టం దావా వేస్తానని, ఆయన్ను కోర్టుకు లాగుతానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. ఆదివారం బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె ప్రభుత్వంపై, హైడ్రా పనితీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

**హైడ్రా తీరుపై ఆగ్రహం**

ఆదిత్య కన్ స్ట్రక్షన్ కబ్జాకు పాల్పడుతోందని గతంలో లేఖ రాసింది రంగనాథ్, కాగా అదే అంశంపై తాము ధర్నా చేస్తే మమ్మల్ని బద్నాం చేస్తారా? అని కవిత ప్రశ్నించారు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో వీడియోలు పెడుతున్నారని, ఈ సాయంత్రంలోపు వాటిని తొలగించకపోతే న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరో వైపు మీరు హైడ్రా నడుపుతున్నారా? లేక గ్రాఫిక్స్ డిజైనర్లుగా కంటెంట్ క్రియేటర్లుగా మారారా? అని ఎద్దేవా చేశారు.

మూసీ ప్రాజెక్టు డీపీఆర్ ఎక్కడని కవిత ప్రశ్న

మూసీ ప్రక్షాళన పేరుతో రాష్ట్రాన్ని ప్రపంచ బ్యాంక్ వద్ద తాకట్టు పెడుతున్నారని కవిత ఆరోపించారు. మూసి సుందరీకరణ పేరుకేనా? లేక ఆ ప్రాజెక్టు డీపీఆర్ ఏమైనా ఉందా అని నిలదీశారు. డీపీఆర్ ఎందుకు బయట పెట్టడం లేదన్నారు.

**అసంపూర్తి డీపీఆర్:**

ప్రాజెక్టు వల్ల ప్రజలకు జరిగే మేలుపై స్పష్టత లేదని, కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసమే ప్రభుత్వం పని చేస్తోందని విమర్శించారు. ఆరు నెలల కాలంలోనే ప్రాజెక్టు అంచనా వ్యయం 1,400 కోట్లు ఎలా పెరిగిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.

నిర్మాణాల అనుమతులు:

గత ప్రభుత్వం రివర్ బెడ్‌లో అనుమతులు ఇవ్వలేదని, ఇప్పుడు రేవంత్ సర్కార్ 18 లక్షల చదరపు అడుగుల నిర్మాణానికి ఎలా అనుమతులిస్తుందని ప్రశ్నించారు.

ప్రభుత్వం మూసి ప్రాజెక్టు పేరుతో రియల్ ఎస్టేట్ దండా చేస్తున్నారు. మూసి బాధితులతో సమావేశం నిర్వహించకుండా కాంట్రాక్టర్, బిల్డర్స్ తో భేటీ కావడం వెనకాల ఉన్నా ఆంతర్యం ఏంటి అని ప్రశ్నించారు. మూసి పక్కన భూములను కేక్ ల్లా పంచుకునే ప్రయత్నం సాగుతుందన్నారు. రేవంత్ రెడ్డి చిన్న మోడీ గా తయారయ్యారని ఏద్దేవా చేశారు. ఇక మూసిలోకి 16 నాళాల నుంచి మురుగు నీరు చేరుతుందని, నాలుగు ఎస్టీపిలు నిర్మిస్తే సరిపోతుందాని ప్రశ్నించారు. ముందు చూపు లేదు, బాధితులకు ప్రత్యామ్నాయం లేదు కాని మూసి ప్రక్షాళన అంటున్నారని విమర్శలు చేశారు.

బాధితుల పక్షాన పోరాటం

వెలుగుమట్ల భూ బాధితుల విషయంలో ఈ నెల 17న 'ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ' వేయనున్నట్లు కవిత ప్రకటించారు. అక్కడ 31 ఎకరాల భూదాన్ భూమిని పెద్దల పాలవనివ్వబోమని, బాధితులకు న్యాయం జరిగే వరకు జాగృతి పోరాటం కొనసాగిస్తుందని వెల్లడించారు. పేదవాళ్ల ఇళ్లను కూలుస్తూ, పెద్దవాళ్ల అక్రమ కట్టడాలను ప్రభుత్వం రక్షిస్తోందని ఆమె ఆరోపించారు.



# నేటి నుంచి అసెంబ్లీ

### గవర్నర్ ప్రసంగంతో మొదలు
### 20న బడ్జెట్.. నెలాఖరు వరకు సమావేశాలు!
### వాడివేడిగా చర్చలకు సిద్ధమవుతున్న అధికార, ప్రతిపక్ష పార్టీలు

హైదరాబాద్, మార్చి 15 (ప్రజా కలం ప్రతినిధి)

రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ నెలాఖరు దాకా సమావేశాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. మొదటి రోజు గవర్నర్ ప్రసంగంతో సభ ప్రారంభం కానుంది. ఈనెల 20న ఆర్థికశాఖ మంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్ర బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. శాసనమండలిలో రాష్ట్ర శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టనున్నారు.

కాగా, ఈ దఫాలో అనేక అంశాలపైన ప్రతిపక్షాలు సంధించే ప్రశ్నలు, ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న అనేక వివాదాస్పద అంశాలపైనా ప్రజలకు స్పష్టత ఇచ్చేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతున్నది. తాజాగా పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా తలెత్తిన అనేక సమస్యల్లో ప్రధానంగా వంటగ్యాస్, పెట్రోల్ వంటి అంశాలు తీవ్రంగా ఉన్నాయి. వీటిపై ఇప్పటికే ప్రభుత్వం స్పష్టత ఇస్తున్నది. అయితే అసెంబ్లీలో ప్రతిపక్షాల ప్రశ్నలు, సర్కారు విధానా న్ని ప్రజలకు తెలిపేలా సభలో కాంగ్రెస్ సభ్యులు మాట్లాడతారని పార్టీవర్గాలు చెబుతున్నాయి.

ఇటీవల గోదావరి జలాల అంశంపై కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం చోటుచేసుకున్నది. ఏపీ ప్రభుత్వం గోదావరి నదిపైన చేపడుతున్న ప్రాజెక్టులపైన ప్రభుత్వం, అధికారపార్టీ తరఫున వివరణ ఇవ్వనున్నట్టు తెలిసింది. గతంలో అసెంబ్లీలో కృష్ణా నదీజలాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. గోదావరి జలాలపైన మరింత స్పష్టత కోసం సభలో చర్చించే అవకాశాలు ఉన్నాయి.

## లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్తగా

# రూ.300 కోట్ల పెట్టుబడులు

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్, మార్చి 15 (ప్రజా కలం ప్రతినిధి)

అమెరికాకు చెందిన కేంబ్రిడ్జ్ ఐసోటోప్ ల్యాబొరేటరీస్ , స్థానిక కెమ్ తత్వ చిరల్ సొల్యూషన్స్ సంయుక్తంగా అధునాతన తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. ఈ కంపెనీలు వచ్చే మూడేళ్లలో రూ.300 కోట్ల పెట్టుబడి పెడతాయని ఐటి, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. హైదరాబాద్ జీనోమ్ వ్యాలీ ఫేజ్--4లో ఏర్పాటు కానున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా 250 మందికి ఉద్యోగాలు లభిస్తాయని ఆయన తెలిపారు. ఆదివారం నాడు సచివాలయంలో తనతో సమావేశమైన రెండు కంపెనీల సిఇఓ లు పెట్టుబడులకు అంగీకరించారని ఆయన చెప్పారు. "లైఫ్ సైన్సెస్, స్పెషాలిటీ కెమికల్స్ రంగాల్లో తెలంగాణ ప్రపంచ స్థాయి కేంద్రంగా ఎదుగుతోంది. కేంబ్రిడ్జ్ ఐసోటోప్ ల్యాబొరేటరీస్, కెమ్ తత్వల భాగస్వామ్యం అంతర్జాతీయ కంపెనీలకు రాష్ట్రంపై ఉన్న ప్రగాఢ విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ పెట్టుబడి ద్వారా అధునాతన కెమిస్ట్రీ, మెటీరియల్స్ రంగాల్లో రాష్ట్ర సామర్థ్యం మరింత పెరుగుతుంది. ఈ అత్యాధునిక తయారీ కేంద్రంలో ఐసోటోప్ లేబుల్డ్ కాంపౌండ్స్ ఉత్పత్తి అవుతాయి. ప్రాజెక్టు పూర్తి అయితే దేశం వీటి దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోగలుగుతుంది. ఔషధ పరిశోధనలు, జీవక్రియపై అధ్యయనాలు, రోగనిర్ధారణ పరీక్షలు, ఆధునిక ఎలక్ట్రానిక్స్, ఆర్గానిక్ ఎలక్ట్రో ల్యూమినిసెంట్ మెటీరియల్స్ (రూజుణ), సెమీకండక్టర్ రంగాల్లో ఇవి విస్తృతంగా ఉపయోగపడతాయి. పరిశ్రమకు ఇక్కడ నెలకొని ఉన్న అనుకూల వాతావరణం, నైపుణ్యం కలిగిన శాస్త్రవేత్తలు, అత్యున్నత మౌలిక సదుపాయాలు, మెరుగైన ప్రభుత్వ విధానాల కారణంగా జినోమ్ వ్యాలీలో పెట్టుబడి పెట్టాలని కంపెనీలు నిర్ణయించుకున్నాయి" అని శ్రీధర్ బాబు వివరించారు. కేంబ్రిడ్జ్ ఐసోటోప్ ల్యాబొరేటరీస్‌తో భాగస్వామ్యం ద్వారా తెలంగాణలో ప్రపంచ స్థాయి తయారీ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయగలమని కెమ్ తత్వ చిరల్ సొల్యూషన్స్ సీఈఓ డా. విశాల్ రాజ్‌పుత్ తెలిపారు. సమావేశంలో కేంబ్రిడ్జ్ ఐసోటోప్ ల్యాబొరేటరీస్ సీఈఓ క్లిఫ్ కాల్డ్‌వెల్, తెలంగాణా లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్ప తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణను దేశంలోనే అభివృద్ధివైపు నడిపిద్దాం

### మైనార్టీలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది
### ఇఫ్తార్ విందులో సీఎం రేవంత్‌రెడ్డి







హైదరాబాద్, మార్చి 15 (ప్రజా కలం ప్రతినిధి)

'నేను మీ సోదరుడిని.. నాకు మీ ఆశీర్వాదం కావాలి. మా ప్రభుత్వం మైనార్టీలకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది' అని ముఖ్యమంత్రి రే వంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమంలో మైనార్టీలకు సింహభాగం ఇచ్చి, అభివృద్ధి వైపు నడిపించే ప్రయత్నం చేస్తున్నామని సీ ఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో ఆదివారం జరిగిన ఇఫ్తార్ విందులో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రంజాన్ పవిత్ర మాసం సమాజంలో సఖ్య త, సోదరభావం పరిఢవిల్లాలి అని ఆకాంక్షించారు. 'ఈ ప్రభుత్వం మీది, నేను మీ సోద రుడిని మనమంతా కలిసి హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్దాం. మీ అందరి ఆశీర్వాదం ఈ ప్రభుత్వా నికి అవసరం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నా రు. మైనార్టీల సంక్షేమం, 4 శాతం రిజర్వేషన్లపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఇవాళ వందలాది మంది మైనార్టీ యువతీ యువకులకు విద్యా, ఉద్యోగావకాశాలు లభిస్తు న్నాయంటే దానికి కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలకు తీసుకువచ్చిన 4 శాతం రిజర్వేషన్లే కారణం అని సీఎం అన్నారు. ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ ద్వారా ప్రభుత్వం సహకరిస్తోందన్నారు. తెలంగాణ వార్తలు 'ప్రపంచంలో యుద్ధ పరిస్థితులు చూస్తున్నాం. భారత్‌లోని మన మధ్య విభేదాలు సృష్టించాలని చూస్తారు.

ఆ మాయ లో మనం పడవద్దు. అందరం కలిసి తెలంగాణను దేశంలోనే అభివృద్ధి పథం వైపు నడిపే ప్రయత్నం చేద్దాం. మైనార్టీల కోసం ఈ ప్రభుత్వం ఎంతవరకు అండగా ఉండా లో అంతవరకు అండగా ఉంటాం. మైనార్టీ నేత అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకున్నామని, మైనార్టీలకు 4 శాతం రిజర్వేష న్ల అమలు చేయడంలో కీలకపాత్ర పోషించిన షబ్బీర్‌అలీనీ ప్రభుత్వ సలహాదారుగా, 8 మంది మైనార్టీలను వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లుగా నియమించుకున్నాం. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం, నిక్కత్ జరీన్‌క్‌కు రూ.2 కోట్లు ఇచ్చి గౌరవించుకున్నాం. పభు త్వం చేపట్టే ప్రతి కార్యక్రమంలో మైనార్టీకి సింహభాగం ఇస్తున్నాం. అంతా కలిసిమెలిసి దేశాన్ని ముందుకు తీసుకుపోవాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి విరించారు. మతాల మధ్య చిచ్చు పెట్టడానికి కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని, వారిపట్ల మనందరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ ఇఫ్తార్ విందులో ఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు తది తరులు పాల్గొన్నారు.



## కలం కౌంటర్



ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
ప్రకటనలకు ఆహ్వానం
క్లాసిఫైడ్స్
లీగల్ నోటీసులు
ప్రారంభోత్సవం
స్వదేశాగమనం
షష్టిపూర్తి మహోత్సవం
జన్మదిన శుభాకాంక్షలు
షష్టిపూర్తి మహోత్సవం
వివాహ మహోత్సవం
శ్రద్ధాంజలి
పదవీ విరమణ
ప్రజా కలం TV
అన్ని రకముల ప్రకటనలకు సంప్రదించండి
94403 52123, 9010972526
79939 41570, 80083 72900
95535 39999, 98490 07793



# ఏప్రిల్ నెలాఖరు నాటికి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి.

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు,**

**- లాభదాయక పంటల వైపు రైతులు దృష్టి సారించాలి - ఫ్యాక్టరీ సమీపంలో సీడ్ గార్డెనింగ్ ఏర్పాటుకు చర్యలు**

**కొణిజెర్ల మండలం అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి తుమ్మల.**



ఖమ్మం మార్చి 15(ప్రజా కలం న్యూస్ )

ఏప్రిల్ నెలాఖరు నాటికి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం కొణిజెర్ల మండలంలో పర్యటించి అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో ఆయిల్ పామ్ మొక్కలు తీసుకొచ్చి మొదటిసారిగా నాటడం జరిగిందని అన్నారు. అప్పటివరకు మనకు ఈ పంట లేదని, రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కూడా ఆయిల్ పామ్ పంట విస్తరణ కోసం అనుమతులు తాను సాధించినట్లు మంత్రి అన్నారు. ప్రతి ఎకరానికి 51 వేల రూపాయలు సబ్సిడీ ప్రభుత్వం రైతులకు అందిస్తుందని అన్నారు. పంటల మార్పిడి చేసుకోలేకపోతే రైతులు ఇబ్బందులు పడతారని, ధాన్యం కొనుగోలును కేంద్ర ప్రభుత్వం క్రమంగా తగ్గిస్తున్నదని తెలిపారు. పంజాబ్ రాష్ట్రంలో వరి పంట వేయకపోతే డబ్బులు ఇస్తున్నారని అన్నారు. యూరియా అధిక వాడకం వల్ల పంజాబ్ లో క్యాన్సర్ ఎక్కువ అయిందని, ప్రస్తుతం మన దగ్గర కూడా యూరియా ఎక్కువగా వాడుతున్నామని దీనివల్ల నష్టాలు వస్తాయని అన్నారు.

పంటల మార్పిడి విధానం రైతులు తప్పని సరిగా అనుసరించాలని లేని పక్షంలో చాలా నష్టాలు వస్తాయని మంత్రి అప్రమత్తం చేశారు. మల్టీ నేషనల్ కంపెనీ గోద్రెజ్ వ్యవసాయ ఉత్పత్తులపై దృష్టి సారించిందని, ఏపీలో గతంలోనే ఫ్యాక్టరీలు ఏర్పాటు చేశారని ప్రస్తుతం ఖమ్మంలో ఫ్యాక్టరీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ తో పాటు ఇక్కడ రీసెర్చ్ డెవలప్మెంట్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. ఈ నెల 22న సిద్దిపేట జిల్లాలో సీఎం రేవంత్ చేతుల మీదుగా జరిగే నూతనంగా నిర్మించిన నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రైతులందరూ వెళ్లాలని, అక్కడ 3 రోజుల పాటు వ్యవసాయ ప్రదర్శన ఉంటుందని అన్నారు. సీడ్ గార్డెనింగ్ ఏర్పాటుకు కంపెనీలకు ప్రభుత్వం నుంచి సంపూర్ణంగా సహకారం అందిస్తామని అన్నారు. సీడ్ గార్డెనింగ్ కోసం రైతుల దగ్గర్నుంచి భూమి తీసుకునే సమయంలో వారు సంతోషంగా ఉండేలా పరిహారం అందించాలని మంత్రి ఆదేశించారు. సీడ్ గార్డెనింగ్ ఏర్పాటు చేయడం ద్వారా దేశ రైతాంగానికి ఉపయోగపడుతుందని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి కోరారు. అకాల వర్షాలు, కరువు కాటకాలకు తట్టుకొని నిలబడే పంట ఆయిల్ పామ్ అని అన్నారు. మిర్చి, మొక్క జొన్న, చివరికి వరిలో కూడా అంతర్ పంట కింద సాగు చేసి మొదటి 3 సంవత్సరాలు ఆదాయం సమకూర్చుకోవచ్చని తెలిపారు. ధాన్యం పంట సాగు వైపు కాకుండా వక్క, జాజి, ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటల వైపు రైతులు దృష్టికి సారించాలని అన్నారు. కష్టాలు లేకుండా తక్కువ ఖర్చుతో మంచి ఆదాయం వచ్చే పంట ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్ పామ్ మాత్రమేనని అన్నారు.

సీడ్ గార్డెనింగ్ కు సంబంధించి ఫ్యాక్టరీ సమీపంలో ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలం రైతులను ఒప్పించి నెలాఖరు నాటికి సేకరణ చేయాలని అన్నారు. ఫ్యాక్టరీ వద్ద రోడ్లు, సబ్ స్టేషన్ సకాలంలో అందేలా చూడాలని అన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రావడం ద్వారా రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీనీ త్వరగా పూర్తి చేసుకొని ప్రారంభించుకునే విధంగా అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. ఆయిల్ పామ్ సాగు జిల్లాలో క్రమంగా పెరుగుతుందని, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ద్వారా స్థానిక రైతాంగానికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ప్రాజెక్ట్ డిజిఎం., సర్పంచ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజకీయ ఉద్యమ శిల్పి మాన్యశ్రీ కాన్సిరాం 92 వ జయంతి వేడుకలు...

కంచికచర్ల. మార్చ్ 15 (ప్రజా కలం న్యూస్)

దేశ పార్లమెంట్ భవనంలో సబ్బండ కులాలు అడుగులు వేయించిన నాయకుడు కాన్సిరాం. భారతదేశ రాజకీయ చరిత్రలో విస్మరించబడిన బహుజన కులాలకు స్థానం కల్పించిన రాజకీయ దురంధరుడు కాన్షిరం. ఘనంగా జరిగిన బీఎస్పీ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మన్యశ్రీ కాన్షీరాం 92వ జయంతి వేడుకలు. బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ,మాన్యశ్రీ కాన్సిరాం, 92వ జయంతి కార్యక్రమం ఈరోజు స్థానిక కంచికచర్లలోని అంబేద్కర్ సెంటర్ నందు యూత్ నాయకులు బడుగు కోటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ఎం,పీ,టీ,సీ,బర్రె ఉదయ్ కిరణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొదటగా భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్షీరాం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ రాజ్యాధికారానికి దూరంగా ఉన్నటువంటి అనేక కులాలను దగ్గరకు చేర్చుకొని బహుజన కులాలుగా మార్చి అధికారపు సింహాసనం మీద కూర్చోబెట్టిన గొప్ప రాజకీయ ఉద్యమ శిల్పి మాన్యశ్రీ కాన్షీరాం అన్నారు. ఓటుకి నోటు పంచుతూ ఓటర్లకు చీపులికరు పంచుతూ ఓటర్ల ను బానిసలుగా చేసిన రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా బీఎస్పీ పార్టీని స్థాపించి అదే ఓటర్లను వారిని బానిసలుగా మార్చిన రాజకీయ పార్టీల గుండెల మీద ఏనుగు అంబారీ ద్వారా ఊరేగించి రాజ్యాధికార పు సింహాసనం మీద కూర్చోబెట్టిన గొప్ప అంబేద్కర్ వారసుడు కాన్షీరాం అని అన్నారు. రాజకీయ అధికారమే సామాజిక మార్పుకు మాస్టర్ కి అనే మహత్తర ఆలోచనతో దేశవ్యాప్తంగా దళితులను,ఆదివాసీలను ",ఇతర వెనుకబడిన వర్గాలను మరియు మైనార్టీలను ఒకే బహుజన శక్తిగా ఏకం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. నేటి బహుజన యువత కాన్షిరం జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాజ్యాధికార పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు జంగా తిరుపతిరావు, కిరణ్, గారపాటి వంశీ ,నూతన్ ,కిషోర్ ,కాటూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో ఘనంగా ముగిసిన మహిళల హాకీ వరల్డ్ క్వాలిఫయింగ్ పోటీలు



హైదరాబాద్, మార్చి 15 (ప్రజా కలం ప్రతినిధి)

గచ్చిబౌలిలో ఘనంగా ముగిసిన మహిళల హాకీ వరల్డ్ క్వాలిఫయింగ్ పోటీలులి లితెలంగాణ క్రీడా రంగానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చిన క్రీడా వేడుకలి హైదరాబాద్ నగరం మరోసారి అంతర్జాతీయ క్రీడా వేదికగా నిలిచింది. నగరంలోని గచ్చిబౌలి హాకీ స్టేడియం వేదికగా నిర్వహించిన మహిళల హాకీ వరల్డ్ క్వాలిఫయింగ్ పోటీలు క్రీడా ప్రపంచాన్ని ఆకట్టుకుంటూ విజయవంతంగా ముగిశాయి. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ పోటీలు కేవలం క్రీడలకే పరిమితం కాకుండా, తెలంగాణ ఆతిథ్యం, నిర్వహణ సామర్థ్యం, క్రీడల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ప్రపంచానికి చాటి చెప్పాయి. మార్చి 8న జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై పోటీలను ఘనంగా ప్రారంభించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన క్రీడాకారులు, అధికారులు, ప్రేక్షకులతో స్టేడియం కిక్కిరిసిపోయి పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ప్రారంభ వేడుకలు తెలంగాణ సంస్కృతి, క్రీడా ఉత్సాహం కలగలిపిన ఒక విశేషమైన క్షణంగా నిలిచాయి. ప్రపంచ కప్ అర్హత కోసం పోటీ ఈ క్వాలిఫయింగ్ పోటీలు ప్రపంచ హాకీ క్యాలెండర్‌లో ఎంతో ప్రాముఖ్యత కలిగినవి. ఆగస్టు 14 నుంచి 30 వరకు నేథర్లండ్స్ మరియు బెల్జియం దేశాల్లో జరగబోయే మహిళల హాకీ ప్రపంచ కప్ పోటీలకు అర్హత సాధించేందుకు ఈ మ్యాచ్లు నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో భారత్‌తో పాటు ఆస్ట్రియా , ఇంగ్లాండ్ , ఇటలీ , కొరియా, స్కాట్లాండ్ , ఉరుగ్వే వేల్స్ వంటి దేశాల జట్లు పాల్గొన్నాయి. ప్రతి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతూ ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ప్రపంచంలోని విభిన్న దేశాల ఆటగాళ్లు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ క్రీడా స్ఫూర్తిని ప్రతిబింబించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లు ఈ పోటీల నిర్వహణలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అత్యంత శ్రద్ధతో పని చేసింది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఆధునిక ఆస్ట్రోటర్ఫ్‌ను ఏర్పాటు చేశారు. స్టేడియం పరిసరాలను అంతర్జాతీయ మ్యాచ్‌లకు అనువుగా అభివృద్ధి చేసి, ప్రేక్షకులకు ఉత్తమ వీక్షణ అనుభూతి కలిగించేలా అన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. విదేశీ జట్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భద్రత, వసతి, రవాణా, వైద్య సేవలు వంటి అన్ని అంశాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రతి జట్టుకు ప్రత్యేక లైసన్ ఆఫీసర్లను నియమించి వారి అవసరాలను సమన్వయం చేశారు. హాకీ ఇండియా ప్రతినిధులతో కలిసి ప్రతి అంశాన్ని పర్యవేక్షిస్తూ పోటీల నిర్వహణను విజయవంతం చేశారు. హైదరాబాద్‌కు విచ్చేసిన క్రీడాకారులు, సాంకేతిక నిపుణులు, అధికారులు తెలంగాణ ఆతిథ్యంపై ప్రశంసలు కురిపించారు. నగర ప్రజల ఆత్మీయత, నిర్వహణలో చూపిన నిబద్ధత తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని వారు పేర్కొన్నారు. లిఉత్సాహంగా పాల్గొన్న రాష్ట్ర నాయకత్వంలి ఈ పోటీలకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ మద్దతు అందించింది. ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ముగింపు వేడుకలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ భారత క్రికెటర్ మరియు ప్రజాప్రతినిధి మహమ్మద్ అజహరుద్దీన్ తదితరులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా పెద్ద సంఖ్యలో ఈ పోటీలను వీక్షించారు. ప్రత్యేక ముఖ్య కార్యదర్శులు జయేశ్ రంజన్, సవ్యసాచి ఘోష్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సంస్థల సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్ డీజీపీ శివధర్ రెడ్డి, సమాచార శాఖ కమిషనర్ ప్రియాంక టీజీఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్, సింగరేణి సంస్థల పర్సనల్ ఆఫీసర్ భార్గవ్ పాత్రో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీమతి సృజన తదితరులు హాజరయ్యారు. లిక్రీడా ప్రముఖుల ఆదరణలి ఈ పోటీలకు పలువురు ప్రముఖ క్రీడాకారులు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ట్రిపుల్ ఒలింపియన్, పద్మశ్రీ అవార్డు గ్రహీత ముకేశ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని యువ క్రీడాకారులను ప్రోత్సహించారు. తెలంగాణకు చెందిన మహిళా క్రీడాకారిణులు నిధి కుల్లర్, ఎండల సౌందర్య, అర్జున అవార్డు గ్రహీతలు ఇషా సింగ్, దీప్తి జీవన్ జీ, అథ్లెట్ సత్తి గీత వంటి క్రీడా ప్రముఖులు ఈ పోటీలకు హాజరయ్యారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు మాజీ హాకీ క్రీడాకారులు కూడా స్టేడియానికి విచ్చేసి మ్యాచ్‌లను వీక్షించారు. ప్రేక్షకులతో కళకళలాడిన స్టేడియం ఈ పోటీలకు ప్రేక్షకుల స్పందన విశేషంగా కనిపించింది. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చేపట్టిన విస్తృత ప్రచారం వల్ల యువత పెద్ద సంఖ్యలో స్టేడియానికి తరలి వచ్చారు. హాకీ మ్యాచ్లకు టికెట్లు పెద్దఎత్తున అమ్ముడుపోవడం ఈ క్రీడకు ఉన్న ఆదరణను తెలియజేసింది. ఆన్‌లైన్ టికెట్ వ్యవస్థ ద్వారా ప్రేక్షకులు సులభంగా టికెట్లు కొనుగోలు చేసి మ్యాచ్‌లను వీక్షించారు. మ్యాచ్‌ల మధ్య విరామ సమయంలో నిర్వహించిన లేజర్ షో, సంగీత కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. దీంతో స్టేడియం మొత్తం ఒక క్రీడా ఉత్సవంలా మారింది. లితెలంగాణ క్రీడా రంగానికి కొత్త మైలురాయిలి ఈ పోటీల విజయవంతమైన నిర్వహణకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోనీ బాలాదేవి నేతృత్వంలో స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, హాకీ ఇండియా ప్రతినిధులు మరియు అంతర్జాతీయ హాకీ సమాఖ్య అయిన ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ (ఖీ×ఐ) మధ్య ఉన్న సమన్వయం కీలకంగా నిలిచింది. అంతర్జాతీయ ప్రమాణాలతో పోటీలను నిర్వహించడం ద్వారా తెలంగాణ రాష్ట్రం క్రీడా రంగంలో తన సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ క్రీడా పోటీలకు హైదరాబాద్ కేంద్రంగా మారే అవకాశాలు ఉన్నాయని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గచ్చిబౌలిలో జరిగిన మహిళల హాకీ వరల్డ్ క్వాలిఫయింగ్ పోటీలు తెలంగాణ క్రీడా చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచాయి. ఈ పోటీల ద్వారా రాష్ట్రం క్రీడల అభివృద్ధికి ఎంత ప్రాధాన్యం ఇస్తోందో ప్రపంచానికి తెలిసింది. క్రీడాకారుల ప్రతిభ, ప్రేక్షకుల ఉత్సాహం, ప్రభుత్వ సహకారంకలిసి ఈ పోటీలను ఒక విశేషమైన క్రీడా పండుగగా మార్చాయి. భవిష్యత్తులో కూడా ఇటువంటి అంతర్జాతీయ పోటీలు హైదరాబాద్‌లో మరింతగా నిర్వహించబడాలని క్రీడాభిమానులు ఆశిస్తున్నారు.





## రాజానగరం హైస్కూల్లో సరస్వతి పూజ సందర్భంగా కోలాటం

శిరివెళ్ల : మండల పరిధిలోని రాజనగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఆత్మీయ వేడుకలు సరస్వతి పూజ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతిరెడ్డి అధ్యక్షతన కోలాటం గురువు గురు ప్రసాద్ ఆధ్వర్యంలో కోలాటం నిర్వహించారు. వివిధ పరిమళ పుష్పాలతో సరస్వతి దేవి విగ్రహాన్ని అందంగా చేసి అలంకరించారు.అందరినీ ఆకట్టుకునే నృత్యం కోలాటం, భక్తి, జానపద, పాటలతో ఆడుతూ పాడుతూ రంగురంగుల దుస్తుల్లో మహిళలు గుండ్రంగా తిరుగుతుంటే చూసేవారికి కన్నుల పండుగ అయినట్టు అయింది .వీటివల్ల కండరాల బలాన్ని పెంచి, ఏకాగ్రతను పెంచుతాయి. కోలాటం లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల చాలా సంతోషంగా ఉందని విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమానికి తిలకరించడానికి వచ్చిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు వచ్చిన వారికి భోజనం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## పరీక్ష ప్యాడ్స్ పెన్నులు పంపిణీ

పత్తికొండ : పత్తికొండ మండలం హోసూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025-26 నాలు బ్యాచ్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి క్రీస్తు శేషులు వాకిటి శ్రీనివాసులు కుమారుడు,వాకిటి రాహుల్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు రాబోయే పరీక్షల కోసం అవసరమైన పెన్నులు, పెన్సిల్స్, ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేయడం జరిగింది. పరీక్షల్లో మంచి ఉన్నత మార్కులు సాధించాలని, పాఠశాల నుండి వంద శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందచేస్తామని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోయనకిష్టన్న, రాఘవేంద్ర, సోమప్ప, గుడిసి జయరాముడు, బిజెపి బ్రహ్మయ్య, బోయ కేశవ నాయుడు, మనీ వర్ధన్ రెడ్డి, యువ స్పందన లక్ష్మన్న బాలువేని శివ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వ్యూహాల్లో గందరగోళం

విజయవాడ : వైఎస్ఆర్‌సీపీలో సీరియస్ గా ఒకే స్ట్రాటజీని కంటిన్యూ చేసే మెకానిజం మిస్ కావడంతో ఆ పార్టీలో గందరగోళం ఏర్పడుతోంది. రాజధాని అమరావతి నుంచి పరిశ్రమల వరకూ అన్ని విషయాల్లోనూ ఓ విధానాన్ని బలంగా చెప్పలేకపో తోంది. విశాఖలో గూగుల్ ఏఐ హబ్ తమ పనితనమేనని.. టీడీపీ క్రెడిట్ చోరీ చేస్తోందని ఆరోపిస్తున్న వైసీపీ అనూహ్యంగా కోర్టులో తమ ఎంపీతో గూగుల్ డేటా సెంటర్ కు వ్యతిరేకంగా పిటిషన్ వేయించడం సంచలనంగా మారింది. కోర్టు స్పందన ఎలా ఉన్నా వైసీపీ తీరు మాత్రం ప్రజల్లో చర్చకు కారణం అయింది. పాత విషయాలపైనా ఇలాగే వ్యవహరించిందన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది. వైసీపీ పార్టీలో ప్రస్తుతం ఒక స్పష్టమైన, స్థిరమైన వ్యూహం లోపించడం ఆ పార్టీ ఉనికికే సవాల్‌గా మారుతోంది. గత ఐదేళ్ల పాలన నుంచి నేటి వరకు కీలక అంశాలపై ఒకే మాట మీద నిలబడలేకపోవడం, పూటకో రకమైన వాదనలను తెరపైకి తీసుకురావడం క్యాడర్‌తో పాటు సామాన్య ప్రజలను కూడా విస్మయానికి గురిచేస్తోంది. పార్టీ అధినేత జగన్ ఆలోచనలకు, క్షేత్రస్థాయిలో పార్టీ తీసుకునే చర్యలకు మధ్య పొంతన లేకపోవడం వల్ల రాజకీయంగా ఆ పార్టీ ఆత్మరక్షణలో పడుతోంది. విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుపై వైసీపీ అనుసరిస్తున్న తీరు ఇందుకు తాజా ఉదాహరణ. ఒకవైపు ఈ ప్రాజెక్టు తమ హయాంలోనే వచ్చిందని, టీడీపీ అనవసరంగా క్రెడిట్ కొట్టేస్తోందని వైసీపీ గట్టిగా వాదిస్తోంది. అయితే, అదే సమయంలో గూగుల్ డేటా సెంటర్ కేటాయింపులకు వ్యతిరేకంగా అదే పార్టీకి చెందిన ఎంపీ కోర్టులో పిటిషన్ వేయడం రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది.మా హయాంలోనే వచ్చింది అని చెబుతూనే, దానిని అడ్డుకునేలా న్యాయపోరాటం చేయడం ఆ పార్టీ ద్వంద్వ వైఖరికి అద్దం పడుతోందలట ఇది ప్రజల్లోకి తప్పుడు సంకేతాలను పంపుతోం దని రాజకీయవర్గాలు చెబుతున్నాయి.

# వైద్యం ఖర్చుల కోసం సాయం అందజేత

జగిత్యాల ప్రతినిధి మార్చి 15 (ప్రజాకలం)

కరీంనగర్ లోని డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజనల్ కోఆర్డినేటర్ సెంటర్ లో ఆఫీసు అసిస్టెంట్ పని చేస్తున్న రాజు తల్లి అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతుండగా, ఆమెకు మెరుగైన వైద్యం కోసం సాయం అందించాలని




సోషల్ మీడియా వేదికగా అభ్యర్థించారు. దీంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ కోఆర్డినేటర్ పరిధిలోని పలువురు విద్యార్థులు తలో కొంత అందించారు. దీంతో సమకూరిన నగదును ఆదివారం నాడు కరీంనగర్ కోఆర్డినేటర్ కార్యాలయంలో కోఆర్డినేటర్ సత్య ప్రకాష్ చేతుల మీదుగా రాజుకు అందించారు. ఈ సందర్భంగా సత్య ప్రకాష్ పూర్వ విద్యార్థులు చాటుకున్న ఔదార్యాన్ని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీలు కొమురయ్య, సత్యనారాయణ, రాములు తోపాటు కాలేజీ పూర్వ, ప్రస్తుత విద్యార్థులు తాజోద్దీన్, లక్ష్మణ్, శ్రీకాంత్, అభినవ్, అలేఖ్య, మమత, గౌతమి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజు తల్లి త్వరగా కోలుకోవాలని విద్యార్థులు ఆకాంక్షించారు.

# మోతే ఏకలవ్య ఎరుకల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం.

జగిత్యాల ప్రతినిధి మార్చి 15 (ప్రజాకలం)

మోతే ఏకలవ్య ఎరుకల సంఘం ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా దాసరి పోచయ్య (ఎల్ ఐ సి), ప్రధాన కార్యదర్శిగా మొగిలి గంగాధర్ ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్ష



పదవికి ఎన్నికలు నిర్వహించగా ఓటింగ్ లో శ్రీరామ్ రాజయ్య ను ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శిగా తెనుగు ఎల్లయ్య, కోశాధికారిగా లోకిని చంద్రమౌళి, సహాయ కోశాదిరిగా దాసరి మీనయ్య, గౌరవ అధ్యక్షులుగా శ్రీరామ్ భగవంతం, సుంతన్ పోచయ్య, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మీకాంతం,వెంకటేశ్ , ఎల్లయ్య(పోస్ట్), కిషన్, శ్రీనివాస్,చిన్నారాజం, రాజేశం, ఎల్లయ్య (పోచయ్య) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సభ్యులు నూతన బాధ్యులకు శుభాకాంక్షలు తెలిపి శాలువలతో సన్మానించి సత్కరించారు.

# ట్రాన్స్ఫార్మర్ తో లో వోల్టేజ్ సమస్య పరిష్కారం

## ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించిన సర్పంచ్ పుల్ల సాయగౌడ్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మార్చి 15 (ప్రజా కలం) జగ్గాసాగర్ గ్రామ వడ్డెర కాలానిలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఆదివారం గ్రామ సర్పంచ్ పుల్ల సాయ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో లో వోల్టేజ్ సమస్య పరిష్కారమైందన్నారు. గ్రామస్తుల పక్షాన తాను కోరగానే ట్రాన్స్ఫార్మర్ అందించిన విద్యుత్ అధికారులకు ఈ సందర్భంగా అయన కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమములో ఏ డీ ఈ రవీందర్, ఏ ఈ రమేశ్, వార్డ్ మెంబర్ లాక్మ కవిత, చంద్ర శేఖర్, లక్ష్మణ్, రాజు, అశోక్, బక్కన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# ఉగాది కవి సమ్మేళనం ఒక ప్రత్యేకత

## మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మార్చి 15 (ప్రజా కలం) తెలుగువారి నూతన సంవత్సర వేడుకలలో కవి సమ్మేళనం అత్యంత ప్రాముఖ్యమైన, సాంస్కృతిక విశేష కార్యక్రమమని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి తెలిపారు. ఆదివారం నాడు మెట్పల్లిలో జరిగిన కవి సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్త కవితలతో సాహిత్య గోష్ఠితో నూతన సంవత్సరానికి స్వాగతం పలకడమే కాకుండా, కవులు తమ స్వీయ రచనలను వినిపించి తెలుగు వారిని ఆకర్షించి ఆకట్టుకుంటారని తెలిపారు. పరాభవ నామ సంవత్సరంలో పట్టణ ప్రజలు అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు నిండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది కవులు తమ కవితలను వినిపించారు. చిన్నారి రవళి తన శాస్త్రీయ నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది.

ఈ కవి సమ్మేళనంలో బెజ్జారపు మురళి, కౌన్సిలర్లు మాసుల ప్రవీణ్ కుమార్, జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు నంబి రాజేంద్ర శర్మ, ప్రధాన కార్యదర్శి మర్రి భాస్కర్, మాడిశెట్టి భూలక్ష్మి, కట్కం కవిత, గుంటుక అశోక్, పెండెం శివానందం, సొప్పరి శ్రీనివాస్, గుర్రాల మాధవ్, బొడ్ల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పద్మశాలి సంఘం అడ్‌హాక్ కమిటీ చైర్మన్‌గా గంగుల సంతోష్ నియామకం



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మార్చి 15 (ప్రజా కలం) కోరుట్ల మార్కండేయ భవనంలో ఆదివారం నిర్వహించిన పట్టణ పద్మశాలి సంఘం అత్యవసర సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత కమిటి మూడేళ్ల పదవీ కాలం ముగియడంతో ఆ కమిటీని రద్దు చేస్తూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. సంఘం కార్యకలాపాలను, దేవాలయ నిర్మాణ పనులను పర్యవేక్షించేందుకు, రాబోయే ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు నూతన అడ్‌హాక్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ అడ్‌హాక్ కమిటీకి చైర్మన్‌గా గంగుల సంతోశ్ సభ్యులందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. వీరికి తోడుగా సలహాదారులుగా సాంబారి ప్రభాకర్, గుంటుక విష్ణు, కేసుల సురేందర్ నియమితులయ్యారు. అడ్‌హాక్ కమిటీ సభ్యులుగా జిల్లా వెంకటేశ్వర్లు, ధర్మపురి వేణుగోపాల్, గుంటుక సదాశివ్, చిలువేరి హన్మండ్లు, సంకు ఆనంద్, భీమనాథి సత్యం, మామిడాల శంకర్, సాంబారి శ్రీనివాస్, జోగ జగదీశ్వర్, పోతు సత్యనారాయణ, ఆడెపు రమణ, బోగ రాజగంగారాం, మ్యాన సతీశ్, జోగ రాజగంగారాం, బండి రవి, పోతు సత్యనారాయణ, అందె గంగాధర్, అన్నారపు వంశీ, గాజెంగి రాజన్న (మెడికల్) ఎన్నికయ్యారు.

ఈనెల 19వ తేదీన జరగనున్న ఉగాది వేడుకలను నూతన అడ్‌హాక్ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. సంఘం, మార్కండేయ మందిర పర్యవేక్షణ బాధ్యతలను ఇకపై ఈ కమిటీయే చూసుకుంటుందని నాయకులు వెల్లడించారు. ఈ సమావేశంలో ఇటీవల జరిగిన మునిసిపల్ ఎన్నికలలో 7వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన ధర్మపురి స్వరూప - వేణుగోపాల్ ని అడ్‌హాక్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.సంఘం, మార్కండేయ మందిరం నిర్మాణ బాధ్యత లను ఇకపై ఈ అడ్ హాక్ కమిటీ యే పర్యవేక్షిస్తుందని నాయకులు తెలిపారు.

# నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణమే లక్ష్యం

## -ఎమ్మెల్యే విజయరమణా రావు

సుల్తానాబాద్,మార్చి15:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ప్రజల సౌకర్యార్థం నియోజకవర్గంలో నాణ్యమైన రోడ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు అన్నారు.కాల్వశ్రీరాంపూర్ ఆర్ అండ్ బి రోడ్డు నుండి సుల్తానాబాద్ పట్టణంలోని మార్కండేయ కాలనీ వరకు రూ.1 కోటి 20 లక్షల నిధులతో నిర్మిస్తున్న నూతన బీటీ రోడ్డు పనులను ఆదివారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల నాణ్యతను తనిఖీ చేసిన ఎమ్మెల్యే, అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అంతర్గత రోడ్ల అభివృద్ధిలో భాగంగా ఈ పనులను చేపట్టినట్లు తెలిపారు. నిర్ణీత కాలపరిమితిలోగా, ఎక్కడా నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలోని ప్రతి మారుమూల ప్రాంతానికి



మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం త్యాగం కరుణకు ప్రతీక

## -రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

పెద్దపల్లి,మార్చి15:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

రంజాన్ పవిత్ర మాసం త్యాగం,కరుణ మరియు సహనానికి ప్రతీక అని రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ అన్నారు.ఆదివారం గోదావరిఖని పాత మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ముస్లిం సోదర సోదరీమణుల కోసం ఏర్పాటు చేసిన దావత్-ఇ-ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్, డిప్యూటీ మేయర్,కార్పొరేటర్లు, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఎమ్మెల్యే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ సమాజంలో మత సామరస్యం,సౌహార్ద్రత మరియు ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు.ఈ పవిత్ర మాసం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి,సుఖసంతోషాలను నింపాలని కోరుకుంటూ,నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఆయన ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు



తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముస్లిం మత పెద్దలు,ప్రజా ప్రతినిధులు,పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొనారు.




# పారిశుద్ధ్య సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

## మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మార్చి15(ప్రజా కలం)పారిశుద్ధ్య సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం సానిటేషన్ సిబ్బందికి సేఫ్టీ కిట్స్, ఎక్యుమేన్స్, పిపిఇ కిట్లను మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ సానిటేషన్ సఫాయి వర్కర్ ఆరోగ్యకరమైన సేఫ్టీ కిట్స్, పిపిఇ కిట్స్ అందించడం జరిగిందని తెలిపారు.సానిటేషన్ సంబంధించి మౌలికారణ, రక్షణ చర్యలు, సిబ్బంది సంక్షేమం గురించి సానిటేషన్ సిబ్బంది డ్రైనేజ్ సమస్యలను ఏ విధంగా పరికరాలను వివరించారు. మున్సిపల్ అందిస్తున్న పరికరాలను భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీ ఓంకారి నవీన్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నరేశ్, నిజాం పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కోటిలింగాల వద్ద గోదావరి నదిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ఎండపల్లి, వెల్గటూర్ మార్చి 15 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామం లో గోదావరి నది లో ఆదివారం రోజున ఉదయం 6:00 గంటలకు




కోటిలింగాల టెంపుల్ వద్ద గోదావరి నదిలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైనది, అట్టి వ్యక్తి వయస్సు అందాద వయస్సు 30 నుంచి 35 సంవత్సరాల వరకు ఉంటుంది అట్టి వ్యక్తి లేత ఆకుపచ్చ రంగు చొక్కా, నలుపు రంగు జీన్స్, ఎరుపు రంగు బనియన్ ధరించి ఉన్నాడు. అట్టి వ్యక్తి మెడలో దుర్గామాత లాకెట్ ధరించి ఉన్నాడు. అట్టి మృతదేహం గురించి ఎవరికైనా సమాచారం తెలిసినట్లయితే వెంటనే వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో గాని సెల్ ఫోన్ నంబర్ 8712656827 సంప్రదించగలరని వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ తెలిపారు.

# ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం

## -హెల్త్ క్యాంపు నిర్వహణ, పిపిఈ కిట్స్ పంపిణీ

ఎండపల్లి, వెల్గటూర్ మార్చి 15 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం జగదేవ్ పేట గ్రామం లో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బందికీ శాలువాల తో సన్మానించడం జరిగింది జరిగింది, పిపిఈ కిట్స్, పంపిణీ చేయడం జరిగింది. గ్రామ పంచాయతీ సిబ్బంది కొరకు హెల్త్ క్యాంప్ నిర్వహణ ఈ కార్యక్రమం లో సర్పంచ్ నల్ల తిరుపతి, ఉపసర్పంచ్ కోర్రి గంగయ్య, వార్డ్ సభ్యులు ఎర్రగొకుల శశికుమార్, దడాల కొమురయ్య, తిరుపతి, సరస్వతి, గౌరీశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఆశ వర్కర్లు, గ్రామ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఇంట్లో నుండి వెళ్ళి గోదావరి నది లో శవమై తేలిన యువకుడు

గొల్లపల్లి మార్చి 15 ప్రజా కలం ప్రతినిధి



గొల్లపల్లి మండలం చిల్వకోడూరు గ్రామానికి చెందిన కాంపల్లి రాము26 అనే యువకుడు ఇంట్లో కుటుంబ సభ్యులతో మనస్పర్ధల కారణాలతో శుక్రవారం రోజు ఉదయం 11 గంటల సమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయాడు.యువకునికి కోసం వెతుకగా ఆదివారం ఉదయం కోటిలింగాల గోదావరి నదిలో స్థానికులకు గుర్తు తెలియని మృతదేహం కనిపించగా పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు తప్పిపోయిన కాంపల్లి రాముగా మృత దేహంగా గుర్తించారు.మృతుడి తమ్ముడు కాంపల్లి లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఎస్సీ వర్గానికి అవకాశం ఇవ్వాలి.

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి స్వామి.**

ప్రజాకలం ప్రతినిధి సిద్దిపేట జిల్లా మార్చి 15:

రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి దళితులకు అవకాశం కల్పించాలని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొత్తపల్లి స్వామి కోరారు. తాను గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో విధేయుడిగా కొనసాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని తెలిపారు. 2004 సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా పనిచేస్తూ గ్రామ అధ్యక్షుడిగా కూడా సేవలు అందించినట్లు చెప్పారు.



2010 నుండి 2014 వరకు ఉమ్మడి దౌల్తాబాద్ మండలంలో ఎంఫీటీసీగా పనిచేసి లింగారెడ్డిపల్లి, చిన్నమాసాన్పల్లి, పెద్ద ఆరేపల్లి, చిన్న ఆరేపల్లి గ్రామాల ప్రజలకు సేవలు అందించినట్లు ఆయన తెలిపారు. అలాగే 2013 నుండి 2016 వరకు ఉమ్మడి దౌల్తాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా పనిచేసినట్లు పేర్కొన్నారు. 2018 నుండి 2020 వరకు రాయపోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా, 2020 నుండి 2023 వరకు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించినట్లు తెలిపారు. 2020 దుబ్బాక ఉపఎన్నికల సమయంలో రాష్ట్ర నాయకులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జీవన్ రెడ్డి, శ్రీధర్ బాబు తదితరుల ఆధ్వర్యంలో మండలంలో పార్టీ కోసం కీలకంగా పనిచేసినట్లు వివరించారు. ప్రస్తుతం లింగారెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, బూత్ అధ్యక్షుడిగా కొనసాగుతూ రాయపోల్ మండలంలో సీనియర్ కార్యకర్తగా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నానని తెలిపారు. నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ మరియు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని అన్నారు. కాబట్టి గత రెండు దశాబ్దాలుగా పార్టీకి విధేయుడిగా పనిచేస్తున్న తనకు రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి అవకాశం ఇవ్వాలని పార్టీ అధిష్టానాన్ని కొత్తపల్లి స్వామి విజ్ఞప్తి చేశారు.

## బాచుపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యం

**కెఎల్ఆర్ సహకారం తో బాచుపల్లి గ్రామానికి పది లక్షల గ్రామ అభివృద్ధి పనులు**

**బాచుపల్లి గ్రామ సర్పంచ్ సబితా యుగంధర్ రెడ్డి**

కందుకూరు, మార్చ్ 15,(ప్రజా కలం)

బాచుపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యం అని బాచుపల్లి గ్రామ సర్పంచ్ సబితా యుగంధర్ రెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కే ఎల్ ఆర్ సహకారంతో గ్రామ సర్పంచ్ సబితా యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పరిధిలో పది లక్షల రూపాయలతో అండర్ డ్రైనేజ్ పనులు మొదలుపెట్టడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. బాచుపల్లి గ్రామానికి అండర్ డ్రైనేజ్ అభివృద్ధి పనుల కోసం 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని కే ఎల్ ఆర్ సహకారంతో అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగిందని అందుకుగాను కె ఎల్ ఆర్ కు బాచుపల్లి గ్రామ సర్పంచ్ సబితా యుగంధర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్,వార్డ్ మెంబర్లు ఎర్ర ప్రమీలు, అనిత, ఏ రాజు, డి నరసింహ, సిహెచ్ కృష్ణ,ఏ మానస, ఏం శాంతమ్మ, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, గ్రామ ప్రజలు ఎం శ్రీశైలం ఏ శ్రీనివాస్ కే శ్రీశైలం కే జంగయ్య ఎం కృష్ణయ్య, టీ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.





## ఆకునూరి నివేదికను పరిగణనలోకి తీసుకోవద్దు

### -తపస్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సునీల్ రెడ్డి

పెద్దపల్లి,మార్చి 15:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)


విద్యావ్యవస్థపై ఆకునూరి మురళి కమిటీ సమర్పించిన నివేదిక ఉపాధ్యాయ వ్యతిరేకమైనదని,దానిని రాష్ట్ర ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోనూ పరిగణనలోకి తీసుకోవద్దని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ముస్కుల సునీల్ రెడ్డి డిమాండ్ చేశారు.కేంద్రం లోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాల ఆవరణలో ఆదివారం తపస్ డివిజన్ ఇంచార్జ్ లింగం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సునీల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఆకునూరి మురళి నివేదిక తప్పులతడకగా ఉందని,ఉపాధ్యాయుల జీతాల గురించి మాట్లాడిన కమిటీ,కనీసం పీఆర్సీ,డీఏ,హెల్త్ కార్డుల సిఫార్సుల గురించి ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు.సెకండరీ,ఇంటర్ బోర్డులను విలీనం చేయడం వల్ల సాంకేతిక సమస్యలు వస్తాయని,వాటిని విడిగానే కొనసాగించాలని కోరారు.ప్రస్తుత ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పెండింగ్ డీఏలు,పెండింగ్ బిల్లులు, పెన్షనర్ల ప్రయోజనాలను వెంటనే మంజూరు చేయాలని ఈ సందర్భంగా తీర్మానించారు. పీఆర్సీ నివేదికను తక్షణమే ఆమోదించి, ఉపాధ్యాయులకు 50 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించి ఉపాధ్యాయ స్నేహపూర్వక ప్రభుత్వంగా నిరూపించుకోవాలని కోరారు.అలాగే దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సీపీఎస్ ను రద్దు చేసి,ఓపీఎస్ ను అమలు చేయాలని,2003 డీఎస్సీ ఉపాధ్యాయులను హైకోర్టు తీర్పుకు లోబడి వెంటనే ఓపీఎస్ పరిధిలోకి మార్చాలని డిమాండ్ చేశారు.నాడు-నేడు తరహాలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లకు బదులుగా ప్రస్తుతం ఉన్న పాఠశాలల్లోనే మెరుగైన సౌకర్యాలు కల్పించాలని,నూతన జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు.మధ్యాహ్న భోజన పథకం బాధ్యతల నుండి ప్రధానోపాధ్యాయులను తప్పించి,ప్రత్యేక ఏజెన్సీని ఏర్పాటు చేయాలని,ఉపాధ్యాయులకు ఎటువంటి షరతులు లేని నగదు రహిత హెల్త్ కార్డులు జారీ చేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర బాధ్యులు ఎలగం కనుకయ్య,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి ఉపాధ్యక్షులు పవన్,వెంకటేశ్వర్లు,కార్యదర్శులు సురేందర్,ఐలయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు అంజయ్య,సందీప్,వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామేశ్వర్, రాజేందర్,సతీష్ రెడ్డి,గణేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.ఇదే క్రమంలో పెద్దపల్లి,ఓదెల,కమాన్ పూర్ మండలాల పూర్తి స్థాయి కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## నేటి నుండి శ్రీరామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు



గొల్లపల్లి మార్చి 15 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపల్లి మండలం చిల్వలోడూరు గ్రామంలోనీ ప్రసిద్ధిగాంచిన పురాతన శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు నేటి నుండి ఈ నెల 23 వరకు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి. ఈ ఆలయానికి త్రికూట ఆలయంగా ప్రత్యేకత ఉంది.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనీ మూడు త్రికూట ఆలయాల్లోశ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం ఒకటనీ ఈ ఆలయాన్ని పొలస రాజులు నిర్మించారని స్థానికుల చెబుతున్నారు.పొలస రాజుల కాలంలోనే ఈ ఆలయాన్ని నిర్మించారని చరిత్ర కారుల అభిప్రాయం ప్రకారం ఆలయం 11శతాబ్దం చివరి దశలో లేదా 12 వ శతాబ్దపూ ప్రథమార్థంలో నిర్మించినట్లు అభిప్రాయం ఆలయ ప్రాంగణంలో సుమారు 25 అడుగుల ఏకశిలా రాతి స్తంభాలు భక్తులను ఆకట్టుకుంటాయి ఆలయంలో శ్రీరామలిగేశ్వర స్వామి తో పాటు కాలభైరవుడు,వెంకటేశ్వర స్వామి విగ్రహాలున్నాయి. ఈ జాతర ఉత్సవాలు 16 సోమవారం రోజు పుణ్యవచనం, అంకురర్పణ,స్వామి వారి కళ్యాణం,అన్నదానం 17 మంగళవారం ఆస్టబలి, స్థాలిపాకం,18 బుధవారం నాగవెళ్ళి,19 గురువారం ఉగాది నూతన సంవత్సరం పంచాంగ శ్రవణం స్వామివారి సేవ 20 శుక్రవారం రథోత్సవం,21 శనివారం ఎడ్ల బండ్ల పోటీలు అన్నదానం రాత్రి స్వామి వారి ఏకాంత సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి అధ్యక్షులు సర్పంచ్ దాసరి తిరుపతి తెలిపారు.



## రాష్ట్ర వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో...

### - కౌన్సిలర్ సిద్ధి శ్రీధర్ గుప్తాకు ఘన సన్మానం

ఎల్లారెడ్డి మార్చి 15 ప్రజా కలం ప్రతినిధి : ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ విభాగం, రాష్ట్ర ఆర్యవైశ్య విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి మున్సిపల్ ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ సిద్ధి శ్రీధర్ గుప్తాను ఆదివారం ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ లోని ముషీరాబాద్ వైశ్య హాస్టల్ లో రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ వైశ్య ప్రజా ప్రతినిధులకు ఏర్పాటు చేసిన అభినందన సభలో శ్రీధర్ ను శాలువా, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రంలోని ఆరు మున్సిపాలిటీలో చైర్మన్ లుగా ఎన్నికైన చైర్మన్లకు, ఆరుగురు మున్సిపల్ వైస్ చైర్మన్ లకు, 49 మంది వార్డు కౌన్సిలర్లను సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ... వైశ్యులు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాపారం తో పాటు రాజకీయాల్లో రాణించాలని, రాజకీయాల్లో చురుకుగా వ్యవహరించే వైశ్యులను ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. దానధర్మాల్లో ముందుండే వైశ్యులు రాజకీయాల్లో కూడా ముందుకు రావాలని ఆయన అన్నారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ ప్రజా ప్రతినిధులకు శాసనమండలి సభ్యుడు బుగ్గారపు దయానంద్, ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ సెంట్రల్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల ఉప్పల శ్రీనివాస్ గుప్త, సెంట్రల్ కమిటీ అడ్వైజర్



గంజి రాజమౌళి, రాష్ట్ర ఆర్యవైశ్య విద్యావంతుల వేదిక అధ్యక్షులు చంద్రప్రకాష్ గుప్తా, రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత తదితరులు ఘనంగా సన్మానించారు. వైశ్య ప్రముఖులు స్వర్గీయ భూపతి కృష్ణమూర్తి శతజయంతి ఉత్సవంలో భాగంగా ప్రజాప్రతినిధులకు సన్మానించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్, సికింద్రాబాద్ కు చెందిన వైశ్య ప్రముఖులతో పాటు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## వ్యక్తి అదృశ్యం కేసు నమోదు

ఎల్లారెడ్డి మార్చ్ 15 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని లింగారెడ్డి పేట్ గ్రామానికి చెందిన చిట్యాల దుర్గేందర్ 30 అనే వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్సై మహేష్ తెలిపారు. దుర్గేందర్ హైదరాబాదులో ర్యాపిడో డ్రైవర్ గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. దుర్గేందర్ తన బావమర్ది ప్రసాద్ ఇద్దరు కలిసి బంధువుల పెళ్లి నిమిత్తం శనివారం సాయంత్రం హైదరాబాద్ నుండి కామారెడ్డికి వచ్చారు. అనంతరం వారిరువురు కామారెడ్డి నుండి నిజాంసాగర్ బస్సు ఎక్కి ఎల్లారెడ్డి వస్తుండగా లింగంపేట వచ్చిన తర్వాత ప్రసాద్ అక్కడ దిగిపోయాడు. దుర్గేందర్ మాత్రం తన కుటుంబ సభ్యులకు, తన భార్య కు ఇంటికి వస్తున్నానని ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. అనంతరం అతడి ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. తర్వాత అతడు ఇంటికి రాకపోవడంతో అతని భార్య, కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గ్రామాలలో, తెలిసిన వారి వద్ద వెతికారు. అయినా అతడి ఆచూకి లభించలేదు. దుర్గేందర్ అన్న పరంధాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. దుర్గేందర్ ఆచూకీ తెలిసిన వారు ఎవరైనా ఎల్లారెడ్డి పోలీసులకు 871268 6160, 8712666233 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.



## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన సర్పంచ్ లు

ఎల్లారెడ్డి మార్చ్ 15 ప్రజా కలం ప్రతినిధి : ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఎల్లారెడ్డి మండలంలోని ఆయా గ్రామాల పారిశుధ్య కార్మికులకు సర్పంచ్లు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పారిశుధ్య కార్మికుల వల్లే



గ్రామాలు సుందరంగా ఉంటున్నాయన్నారు. అలాగే తాగునీటి సరఫరా, ఇంటి, కుళాయి పన్నుల వసూళ్లతో పాటు ఇతర గ్రామ పంచాయతీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ గ్రామాభివృద్ధికి వారు ఎంతగానో సహకరిస్తున్నారని సర్పంచులు కొనియాడారు. అలాగే పారిశుద్ధ్య కార్మికులకు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు కలిసి వైద్య పరీక్షలు సైతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం నిరంతర ప్రక్రియ

**గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి**

గజ్వేల్ :15 మార్చ్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

అర్హులైన ప్రతి పేదకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు వర్తింపజేస్తుండగా, రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం నిరంతర ప్రక్రియని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని క్యాసారంలో ఇందిరమ్మ గృహాన్ని లబ్ధిదారులతో కలిసి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరీ చేస్తుండగా, ఆరు గ్యారెంటీలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ సరఫరా, రూ 500 కే వంట గ్యాస్ సిలిండర్ పంపిణీ, రేషన్ కార్డు మంజూరితో పాటు సన్న బియ్యం అందజేత తదితర పథకాలు వర్తింపజేస్తున్నట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా గజ్వేల్ నియోజకవర్గానికి 35 వేల ఇండ్లను మంజూరు చేయగా, అందులో 80 శాతం మంది లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బిల్లులు చెల్లిస్తుండగా, ఇందులో ఎలాంటి మధ్య దళారీలు ఉండరని చెప్పారు. సొంత స్థలం ఉన్న పేదలు నేరుగా సంప్రదిస్తే ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తామని పేర్కొన్నారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రూ 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, సన్నధాన్యానికి రూ 500 బోనస్, పేదలకు రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ తదితర సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. స్థానిక సమస్యలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధికి పెద్దపీట వేస్తుండగా, అన్ని పంచాయతీలకు ప్రభుత్వం నిధులు మంజూరీ చేసిందని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు నాయిని యాదగిరి, కొండల్ రెడ్డి, మహేష్, గుంటుకు శ్రీనివాస్, నక్క రాములు గౌడ్, నేత నాగరాజు, అభిషేక్ రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.





## నేడు రాంసాగర్ లో కోటి తలంబ్రాల దీక్ష

### భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.

సిద్దిపేట జిల్లా మార్చి 15 ప్రజాకలం ప్రతినిధి

భద్రాచల సీతారాముల కళ్యాణంలో గోటి తలంబ్రాలే వాడతారు. ఈ తలంబ్రాల దీక్ష కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ గ్రామంలో రామాలయ కమిటీ ఆధ్వర్యంలో నేడు 108 కలశాలతో కోటి తలంబ్రాల దీక్ష కార్యక్రమం ఉంటుందని దీనికి సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించారు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇతర గ్రామాల భక్తులు కూడా ఈ కార్యక్రమంలో ఓల్గొన వచ్చున్నారు. గోటి తలంబ్రాల కార్యక్రమంలో స్త్రీ, పురుష లింగ భేదం లేకుండ అందరు పాల్గొనాలన్నారు. మనం లేకున్నా మనం ఓలిచే తలంబ్రాలు కళ్యాణంలో ఉంటే బహు పుణ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయం కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## త్యాగం, క్రమశిక్షణ, సేవాభావానికి ప్రతీక రంజాన్-శ్రీలత శోభన్

సికింద్రాబాద్ :మార్చి 15: ప్రజా కలం ప్రతినిధి

రంజాన్ మాసం త్యాగానికి, క్రమశిక్షణకు సేవాభావానికి ప్రతీక అని మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ తర్నాక డివిజన్ పరిధిలోని టిప్పు ఖాన్ మసీదు వద్ద




ఏర్పాటు చేసిన రంజాన్ వేడుకలకు ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రభుత్వం ముస్లిం కుటుంబాలకు రంజాన్ గిఫ్టలను పంపిణీ చేశారు. పేద ముస్లిం కుటుంబాలు పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో బియ్యం, పప్పులు, నిత్యావసర సరుకులు, పండ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. సమాజం లోని అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో, ఐక్యతతో మెలిగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నిరుపేదలకు అండగా నిలవడంలోనే నిజమైన తృప్తి ఉంటుందని, భవిష్యత్తు లోనూ ఇటువంటి సేవా కార్యక్రమా లను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన సర్పంచ్

మెదక్ మార్చి 15(ప్రజాకలం ప్రతినిధి)కొల్చారం మండలం రంగంపేట గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రంగంపేట సర్పంచ్ స్వర్ణలత విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సర్పంచ్



పాలకమండలితో కలిసి ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ కార్మికులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఒక్కొక్క కార్మికుడికి 2 జతల యూనిఫామ్, రక్షణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వర్ణలత విజయ్ కుమార్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేమన్నారు. ప్రతి వీధి పరిశుభ్రంగా ఉండాలంటే పారిశుద్ధ కార్మికులంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిట్కుల సురేష్, పంచాయతీ సెక్రటరీ రాజు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఏకీకృత భూ సమీకరణకు ప్రాధాన్యతనివ్వండి

పాడేరు: రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, పర్యాటక రంగాల విస్తరణకు వీలుగా ప్రభుత్వ భూములను ఏకీకృతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అడిగిన పలు అంశాలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. అల్లూరి జిల్లా అనంతగిరి పరిధిలో దాదాపు 496 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నప్పటికీ, అది అక్కడక్కడా విసిరివేసినట్లుగా ఉందని కలెక్టర్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సిఎం, ఇప్పటికే అమల్లో ఉన్న 'ల్యాండ్ ఎక్స్ఛేంజ్ పాలసీ' ను ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రైవేట్ వ్యక్తుల భూములకు బదులుగా వేరే చోట భూమిని కేటాయించి, ఒకే చోట పెద్ద మొత్తంలో భూమిని సమీకరించడం ద్వారా పరిశ్రమలకు లేదా పర్యాటక ప్రాజెక్టులకు కేటాయించడం సులభమవుతుందని ఆయన పేర్కొన్నారు. చింతపల్లిలో కుంకుమపువ్వు కుంకుమపువ్వు సాగుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ వివరించారు.

# సంగారెడ్డి జిల్లా సమగ్రాభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్లో 10వేల కోట్లు నిధులు కేటాయించాలి .

-మంజీరా జలాలు సంగారెడ్డి జిల్లా ప్రజల హక్కు. జిల్లా ప్రజల సాగు తాగు కు ఇవ్వాలి.
-మెట్రో రైల్ మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు పొడిగించాలి .
-మంజీరా నది. నక్కవాగు కాలుష్యపు వ్యర్థాలు నుండి రక్షించేందుకు తీసుకోవాలి.
-తారా డిగ్రీ కాలేజ్ ను యూనివర్సిటీ గా అప్గ్రేడ్ చేయాలి .
-మంత్రి దామోదర్ రాజనర్సింహ కు వినతిపత్రం. -సిపిఎం జిల్లా కార్యదర్శి జి జయరాజు .
-సిపిఎం రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు .




సంగారెడ్డి ప్రతినిధి మార్చి 15(ప్రజాకలం):

సంగారెడ్డి జిల్లా సమగ్రాభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్లో 10వేల కోట్లు నిధులు కేటాయించాలని మంజీర జలాలు సంగారెడ్డి జిల్లా ప్రజలకు సాగుకు తాగుకు ఇవ్వాలని మెట్రో రైల్ మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు పొడిగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి జయరాజు డిమాండ్ చేశారు. ఆదివారం నాడు సిపిఎం సంగారెడ్డి లోని కేవల్ కిషన్ భవన్లో సిపిఎం రౌండ్ టేబుల్ సమావేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ అధ్యక్షతన జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి జయరాజు మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కూతవేటు దూరంలో జిల్లా ఉన్న అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. నేటికీ నారాయణఖేడ్ అందోల్ జహీరాబాద్ ప్రాంతాల నుండి వలసలు పోతున్నారని అన్నారు. జిల్లాకు గుండెకాయ లాంటి మంజీరా నది పైన సింగూర్ ప్రాజెక్టు ఉన్నది సారవంతమైన భూములు అనేక ఇతర వనరులు ఉన్న అభివృద్ధి జరగ లేదని అన్నారు. ఇందులో పాలకుల యొక్క నిర్లక్ష్యం ఉందని అన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు వేసి రాష్ట్ర బడ్జెట్లో 10 వేల కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశార. బసవేశ్వర సంగమేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలి సాంస్కృతిక కార్యక్రమా నల్లవాగు నారింజ ప్రాజెక్ట్ గంగకత్వ బొగులంపల్లి మల్కాపూర్ చెరువులకు నిధులు కేటాయించాలి రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సామాజిక ఉద్యమకారులు ఎం.అనంతయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం నర్సింలు, తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, టిటిఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు రాములు, మహిళా సంఘం నాయకురాలు న్యాయవాది లక్ష్మి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం చర్చనీయాంశం చేయడం అభినందనీయమని అన్నారు. పై అంశాలను సాధించడానికి ప్రజల్ని చైతన్యవంతం చేయాలని అన్నారు అందుకు ప్రజలు సమీకరించి ప్రభుత్వంపై వత్తిడి చేయడం వలనే సాధ్యమవుతాయని అన్నారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక, కంటోన్మెంట్ వాణికి ముడి

### కంటోన్మెంట్ రూపు రేఖలు మార్చుతా, ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు అభివృద్ధికి బాటలు, 99 రోజుల గడువు




కంటోన్మెంట్: మార్చ్ 15: ప్రజాకలం ప్రతినిధి

కంటోన్మెంట్ రూపు రేఖలు మార్చుతాని ఎమ్మెల్యే షబందం చేశారు. కేవలం 99 రోజులల్లోనే ఆ ప్రక్రియను పూర్తి చేసి గ్రేటర్ లో నంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతాని వెల్లడించారు. దేనితో స్థానికుల్లో సంతోషం నెలక్కొన్నది. రాబోయే వంద రోజుల్లోనే ఈ మార్పు కన్పిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ వాణి,ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక ముడి కంటోన్మెంట్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే చేపట్టిన కార్యక్రమం కంటోన్మెంట్ వాణి. నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం చేయడమే ప్రధాన ఎజెండా. భవన నిర్మాణ సమస్యలు తాగునీరు విద్యుత్తు ఇలా కొన్ని సమస్యలు పరిష్కారం లభించక బోర్డు నుండి సహకారం లేక ఇబ్బంది పడుతుంటే ఆయా సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కానీ ప్రభుత్వం గ్రేటర్లో చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమానికి, కంటోన్మెంట్ వాణి కి ముడిపెట్టారు. బోర్డు పరిధిలో ఉన్నా ప్రజల కోసం వాణి సాగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని మోండా డివిజన్ లోని మారేడ్ పల్లి షెనాయ్ గ్రౌండ్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కార్పొరేషన్ లోని రెవెన్యూ, గృహ నిర్మాణ, ఎవీఈూ, ఇంజనీరింగ్, హెల్త్ అండ్ శానిటేషన్, హార్టీ కల్చర్, ఎలక్ట్రిసిటీ, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్, సివిల్ సప్లయ్ వంటి అన్ని విభాగాల ప్రభుత్వ అధికారులు సిబ్బంది పాల్గొని ప్రజా సమస్యలను తెలుసుకుని, వినతులను స్వీకరించారు.

ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు తిరగడం ఇబ్బందిగా ఉంటుందని, అన్ని శాఖల అధికారులు ఒకే చోటకు తీసుకువచ్చి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్ల తెలిపారు. ఇక ప్రభుత్వం 99 రోజులలో అన్ని డివిజన్లలో ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చేపట్టాగా.. ప్రజల మౌలిక అవసరాలైన తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, ఆరోగ్యం, శానిటేషన్ వంటి సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు , రేషన్ కార్డులు, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు వంటి వినతులను అర్హులైన వారికి అందేలా చూస్తామని స్పష్టం చేశారు. ప్రజలు వారి సమస్యలను పరిష్కరించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ యాదవ్, అరవింద్ యాదవ్, వైష్ణవి యాదవ్, నర్సింగరావు, వెంకట్రాజు, ధనలక్ష్మి, బాబూరావు తదితరులు పాల్గొన్నారు

# 200 లకు దేశాల్లో... లయన్స్ క్లబ్ విస్తృత సేవలు

### ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ డైరెక్టర్ లయన్ బాబురావు

గజ్వేల్ :15 మార్చ్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

ప్రపంచంలోనే అతిపెద్ద సేవా సంస్థగా, 200 లకు పైగా దేశాల్లో లయన్స్ క్లబ్ విస్తృత సేవలు అందిస్తున్నట్లు ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ డైరెక్టర్ లయన్ బాబురావు స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆదివారం జరిగిన సుమాంజలి రీజియన్ కాన్ఫరెన్స్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మెదక్ ఎంపీ రఘునందన్ రావు, రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్త, రీజియన్ మహిళా విభాగం అధ్యక్షులు సుమలత గుప్తలతో కలిసి ఆయన మాట్లాడారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో లయన్స్ క్లబ్ సేవలు నేరుగా అందిస్తుండగా, రీజియన్ స్థాయిలో గజ్వేల్ లయన్స్ క్లబ్ అగ్రగామిగా నిలిచినట్లు తెలిపారు. క్షయ వ్యాధి నివారణ, ఎయిడ్స్, ఆరోగ్యం, క్యాన్సర్ పై అవగాహన,




విద్య, క్రీడలు, ఆకలి నిర్మూలన, పర్యావరణం, కాలుష్య నియంత్రణ, మొక్కలు నాటడం, అనాధ ఆశ్రమాల నిర్వహణ, అవయవ సేకరణ, వివిధ విపత్తులు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ పేద ప్రజలకు లయన్స్ క్లబ్ చేరువైనట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రాణాలు కోల్పోయిన వివిధ వర్గాల నుండి అవయవాలు సేకరించి ప్రాణాలు పోస్తుండగా, గజ్వేల్ కు చెందిన లయన్ నంగునూరి సత్యనారాయణ గుప్త కృషితో




వందకు పైగా ఐ బాల్స్ సేకరించి ఇతరులకు చూపును ప్రసాదించినట్లు స్పష్టం చేశారు. ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు పంపిణీ చేస్తుండగా, అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. రోజురోజుకు పెరిగిపోతున్న క్షయవ్యాధి, ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాధులపై చైతన్యం చేస్తూ సామాజిక సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా 15 లక్షల మంది సభ్యులతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. గజ్వేల్ ప్రాంతంలో లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం చేస్తుండగా, ఎంపీ రఘునందన్ రావు సహకారంతో స్థలం అందజేస్తే ఆసుపత్రి నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కాగా లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలకు తన వంతు సంపూర్ణ సహకారం ఉంటుందని ఎంపీ రఘునందన్ రావు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్త అధ్యక్షత వహించగా, జాతీయ స్థాయి లయన్స్ అమర్నాథ్, ప్రకాష్ రావు, విజయలక్ష్మి, నర్సింహ రాజు, సూర్యారావు, పూర్వ అధ్యక్షులు ఉప్పల మెట్టయ్య గుప్త, పరమేశ్వర చారి, దుర్గాప్రసాద్, సత్యనారాయణ, నేతి శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## 16 ఏళ్ల లోపు పిల్లలకు సామాజిక మాధ్యమాలపై నిషేధం విధించాలి

### - డాక్టర్ దేశబోయిని నర్సింహులు

గజ్వేల్:15 మార్చ్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిని నర్సింహులు తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతూ,16 ఏళ్ల



లోపు పిల్లలకు సామాజిక మాధ్యమాల వినియోగంపై నిషేధం విధించాలని సూచించారు. సామాజిక మాధ్యమాల అధిక వినియోగం వల్ల పిల్లల్లో ఏకాగ్రత లోపం, నిద్రలేమి, నిరుత్సాహం పెరుగుతున్నాయి. హింసాత్మక విషయాలు, అపరిచితులతో పరిచయాలు, సైబర్ వేధింపులు పిల్లల భద్రతకు తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయి. అలాగే కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఇప్పటికే తీసుకున్న చర్యలు ఆదర్శమని, తెలంగాణలో కూడా రాబోయే సమావేశాల్లో చట్టం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## హైదరాబాద్‌లో ఘనంగా మాలజంగాల మహాసభ

### - మాలజంగం డిమాండ్లు తీర్చాలని బైరి వెంకటేశం డిమాండ్
### -కులధ్రువీకరణ పత్రాలు తహసీల్దార్ ద్వారా ఇవ్వాలని డిమాండ్




హైదరాబాద్:15 మార్చ్ ( ప్రజా కలం ప్రతినిధి )

హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య భవన్ లో మాలజంగాల మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన 57 ఎంబీఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేశం మాట్లాడుతూ,సమితి కృషి ఫలితంగా ఎస్సీ ఉపకులాలందరికీ త్వరలో తహసీల్దార్ ద్వారానే కులధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తామని ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. 57 ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, మాలజంగం పూజరులను శైవక్షేత్రాల్లో పూజారులుగా నియమించి గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో మాలజంగం కుల భవనం నిర్మాణం,నామినేటెడ్ పదవుల్లో మాలజంగాలకు అవకాశం కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర మాలజంగం మహేశ్వర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పర్శ శ్యామ్ రావు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాలూకా రాజేందర్, ముఖ్య సలహాదారులు రాజాం ఉమాపతి, పురం శివశంకర్, కన్వీనర్ మదారి ఉమాపతి, కార్యనిర్వాహక అధ్యక్షులు ఎల్పుల సత్యమహేష్, ఈసరి సత్యానందం, కొండ మచేందర్,ఎల్పుల నాగరాజు,బొబ్బిలి రమేష్, గౌడి అమర్నాథ్, తదితరులు పాల్గొన్నారు.





## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులకు మాజీ ఎమ్మెల్యే ఆరూరి పరామర్శ.

( వరంగల్/ పర్వతగిరి) మార్చి 15, ప్రజాకలం ప్రతినిధి.

వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం ఎనుగల్ గ్రామానికి మాజీ ఎంపిటిసి కోల మల్లయ్య అనారోగ్యం సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించి అనంతరం అదే గ్రామానికి చెందిన తక్కలపల్లి భాస్కర రావు గారి తల్లి గారైన సుభద్ర దేవి ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 55వ డివిజన్ పరిధిలోని భీమారం గ్రామానికి చెందిన కంచర్ల సత్యమ్మ గారు ఇటీవల మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరి మండల కేంద్రంలో 17న ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు.

### -- వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి.

### -- మండల వైద్యశాఖ అధికారి డాక్టర్ వి. ఉదయ్ రాజ్.

( వరంగల్/ పర్వతగిరి) మార్చి 15, ప్రజాకలం ప్రతినిధి.



ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వరంగల్ జిల్లా, పిహెచ్సి పర్వతగిరి ఆధ్వర్యంలో ఈ నెల 17న (మంగళవారం) పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది. ఈ వైద్య శిబిరంలో పిల్లల, స్త్రీల , ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, కంటి, దంత వైద్యులు పాల్గొంటారు. కాబట్టి మండల ప్రజలు ఏదైనా గుర్తింపుకార్డుతో హాజరై, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తగిన చికిత్సలు పొందగలరని మండల వైద్యశాఖ అధికారి డాక్టర్ వి.ఉదయ్ రాజ్, డాక్టర్ జె. మౌనిక తెలిపారు.

## ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

### -99 రోజుల కార్యాచరణలో భాగంగా పీపీఈ కిట్లు పంపిణీ.

### -పంపిణి చేసిన సర్పంచ్ చీటూరి రాజు.

(వరంగల్ / వర్ధన్నపేట) మార్చి 15 ప్రజాకలం ప్రతినిధి:

వర్ధన్నపేట మండలం అంబేద్కర్ నగర్ గ్రామపంచాయతీలో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి వారికి పీపీఈ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని గౌరవ సర్పంచ్ శ్రీ చీటూరి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.గ్రామ పరిశుభ్రత కోసం కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తిస్తూ వారికి సన్మానం చేసి పీపీఈ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని సర్పంచ్ చీటూరి రాజు పేర్కొన్నారు. వారి ఆరోగ్యం, భద్రత దృష్ట్యా పీపీఈ కిట్లు అందజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొని పారిశుద్ధ్య కార్మికులను అభినందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్ నగర్ (ఐ/సి)తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.



# భద్రాచలం లో ఘనంగా కాన్షీరాం 92వ జయంతి వేడుకలు"

### బహుజన రాజకీయాలకు దిశానిర్దేశం చేసిన మహానేత కాన్షీరాం --



భద్రాచలం, మార్చి 15 (ప్రజా కలం ప్రతినిధి)

భద్రాచలం లో బహుజన్ సమాజ్ పార్టీ స్థాపకుడు బహుజన్ నాయక్ కాన్షీరాం 92వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పులే అంబేద్కర్ యువజన సంఘం మరియు తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బయ్యన వీరబాబు జిల్లా అధ్యక్షులు ,మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ స్థాపకుడు కాన్షీరాం సాబ్ చేసిన సేవలు భారత రాజకీయాల్లో చిరస్మరణీయమన్నారు. కాన్షీరాం సాబ్ లేకపోతే ఈ రోజు బహుజన రాజకీయాలకు బలమైన వేదిక ఏర్పడేది కాదని అన్నారు. అణగారిన వర్గాల రాజకీయ సాధికారత కోసం ఆయన జీవితాంతం పోరాడిన మహానేత అని కొనియాడారు. సరోజినీ వృద్ధాశ్రమం లో వృద్ధుల కు పండ్లు,రొట్టలు పంచినారు భారతదేశ చరిత్రలో కాన్షీరాం లాంటి గొప్ప నాయకుడు అరుదుగా ఉంటారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను యువత ఆచరణలో పెట్టి సమాజంలో సమానత్వం సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుమ్మరిపల్లి శ్రీను, శెట్టి సుదర్శన్ , కుమ్మరిపల్లి సుధీర్ , పెరమల్ల ప్రతాప్ అన్నపూర్ణ, రాణి, విజయ, లక్ష్మి తదితరులు, మహిళలు మరియు పిల్లలు పాల్గొన్నారు.

### దిక్కులేని సమాజం దిక్సూచి మాన్యశ్రీ కాన్సిరాం గారి

# 92 జయంతి వేడుకలు

### షెడ్యూల్ కులాల జేఏసీ నాయకులు



భద్రాచలం, మార్చి 15 (ప్రజా కలం ప్రతినిధి)

స్థానిక భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు షెడ్యూల్ కులాల జేఏసీ నాయకులు ఆధ్వర్యంలో మాన్యశ్రీ కాన్షిరాం 92వ జయంతి వేడుకను కేక్ కటింగ్ తో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా షెడ్యూల్ కులాల జేఏసీ నాయకులు న్యాయవాది ఆవులూరు సత్యనారాయణ, పడి సిరి శ్రీనివాస్ బైండ్ల, సాధన పల్లి సతీష్, అల్లాడి పౌల్ రాజ్, అలవాల్ రాజా పెరియర్, గడ్డం సుధాకర్, శ్రీధర్ గడ్డ శేఖర్, తిప్పనపల్లి ఆనంద్, సామాజిక ఉద్యమ కారులు డాక్టర్ భానుప్రసాద్, ఈటి రాజేశ్వరరావు,లు ఈ దేశ భూమి పుత్రులైన మూల్ నివాసి ప్రజలకు బహుజన దినోత్సవ శుభాకాంక్షలు. అనంతరం షెడ్యూల్ కులాల జే ఏ సీ నాయకులు మాట్లాడుతూ... వ్యవస్థాపక సభ్యులు మరియు జాతీయ అధ్యక్షులు మాన్యశ్రీ కాన్షిరాంగారు స్వశక్తితో ఎదిగిన శక్తివంతమైన నాయకుడని,ఎస్సీ, ఎస్టీ ఓబీసీ ,మత మైనారిటీల ఉద్యోగులను సమీకరించి వారిలో బహుజన మహనీయుల బావజాలాన్ని నింపి వారిలో పే బ్యాక్ టూ ది సొసైటీ బాధ్యతలను వారికి పరిచయం చేసి

టైం టాలెంట్ అండ్ ట్రేసురీ సమాజానికి ఇచ్చేలా ప్రోత్సహించారని,తద్వారా బహుజన మూలనివాసి ప్రజల బహుజన పరివారాన్ని తయారుచేశారని పేర్కొన్నారు.

మహాత్మా పూలే ,బి. ఆర్ అంబేద్కర్,ఉద్యమాలను శాస్త్రీయంగా పరిశోధించి వేలకులాలుగా చెల్లాచెదురైన కులాలను సంఘటిత శక్తిగా మలిచారని కొనియాడారు.

ఓట్లు మావి సీట్లు మీవా ఇకపై చెల్లదు ఇకపై చెల్లదు అంటూ 85 శాతం మెజారిటీ బహుజనులపై 15% వున్న అగ్రవర్ణ మైనారిటీల పెత్తనం ఇంకెన్నాళ్లు అంటూ ఇక సాగదని దేశ రాజకీయ పుటలపై అంబెడ్కర్ ఆలోచనల భావజాలాన్ని ప్రసరింప చేసిన వ్యూహానిపుణుడు కాన్షిరాం అని గుర్తు చేశారు.

భారతీయ ప్రజాస్వామ్య ఎన్నికల గణాంకాలలో బహుజనుల ఐక్యత బలమెంతో తన వేలి కోణలమీద లెక్కగట్టి ఓట్లు సీట్ల అధికారక్రీడను తలక్రిందులు చేసి చెప్పగలిగిన గణిత బోధకుడు, పెన్ను నిలబెడితే మనువు సమాజం పెన్ను పడుకోబెడితే మన సమాజం అని సూత్రీకరించారని వారు అన్నారు.

మనువాద కులాధిపత్యం కులంతోనే అంతం చేయాలనీ బహుజన రాజ్యాధికారం కోసం బ్రాహ్మణీయ శక్తులు వేల ఏళ్లుగా బహుజనుల భుజాలపై తిష్ట వేసి కూర్చున్నాయి.మొట్టమొదటి సారి కాన్సిరాం వాళ్ళ భుజాలపై ఎక్కి ఆత్మగౌరవంతో కూడిన అధికారం సంపాదించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆదినంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినందనీయమం. ఎమ్మెల్యే రామారావు పటేల్.

నిర్మల్ మార్చి 15 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

భైంసా పట్టణంలో ఆదివారం డాక్టర్ కాశీనాథ్ నూతన మమతా హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భైంసా ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఇలాంటి ఆధునిక వైద్యసదుపాయాలు ఎంతో అవసరమని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు దగ్గరలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు.డాక్టర్ కాశీనాథ్ మాట్లాడుతూ మమతా క్లినిక్ ద్వారా సాధ్యమైనంత తక్కువ ఖర్చుతో ప్రజలకు మెరుగైన చికిత్స అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భైంసా మున్సిపల్ చైర్మన్ తుమోళ్ళ దత్తు మరియు వార్డు కౌన్సిలర్లు స్థానిక



ప్రజాప్రతినిధులు, వైద్యులు, ప్రముఖులు, అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో.

# ఘనంగా మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు పుట్టిన రోజు వేడుకలు



పాలేరు మార్చి 15 (ప్రజా కలం న్యూస్)

నేలకొండపల్లి ఆదివారం ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, పుట్టిన రోజు వేడుకలు. నేలకొండపల్లి మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలిచినా ఓడినా ప్రజల మధ్యే ఉండే,ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న.బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్షనేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు.నామా నాగేశ్వరరావు కి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు భగవంతుడు వారికీ దీర్ఘాయువు, మంచి ఆరోగ్యం ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు, డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, టౌన్, అధ్యక్షులు గడ్డం లక్ష్మయ్య, కార్యదర్శి ఎండి వాజిద్, నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, తిరుమలాపూరం సర్పంచ్ కమదన ప్రవీణ్, లింగం ఎలమంద, పావినేని వెంకటనారాయణ, ఆకుల వెంకయ్య, .వెంకటేష్, నాగేశ్వరరావు మాదాసు ఆదం, కే. ప్రసాద్, సిద్దు, భార్గవ్ ,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ వి ఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ లో 2వ రోజు "టెక్ స్ప్రింగ్ ఫెస్ట్ "

హనుమకొండ మార్చి 15 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ భీమారం లోని ఎస్ వి ఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ లో 2వ రోజు టెక్ స్ప్రింగ్ ఫెస్ట్ కార్యక్రమం ఉత్సాహ భరితంగా సాగింది.ఈ కార్యక్రమానికి ఎస్ వి ఎస్ ఇన్స్టిట్యూషన్స్ వైస్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి సువర్ణ అధ్యక్షత వహించి వారు మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక విద్యతో పాటు సృజనాత్మకతను



పెంపొందించుకోవాలని,ఇలాంటి టెక్నికల్ ఫెస్టులు విద్యార్థుల్లో కొత్త ఆలోచనలు ఆవిష్కరణలకు వేదికగా నిలుస్తాయని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో పరిశోధనలు స్టార్ట్ ఆఫ్ లు ఇన్నోవేషన్ లపై దృష్టి సారించి సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులు చేయాలని ప్రోత్సాహించారు. అనంతరం ప్రముఖ వైద్య నిపుణులు మమత హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్ డా మాధవి ముఖ్యఅతిథిగా హాజరై ఫెస్ట్ లో నిర్వహించిన వివిధ టెక్నికల్,ఇతర ఈవెంట్లలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక విద్యను సమర్ధవంతంగా వినియోగించుకొని సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు కొత్త ఆలోచనలతో ముందుకు సాగుతూ పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉషా కిరణ్, అధ్యాపకులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు ఘనంగా సన్మానించిన తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి... ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్...

మల్హర్ మార్చ్ 15 ప్రజాకలం ప్రతినిధి...




మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో బాగంగా ఆదివారం స్థానిక సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్ ఆధ్వర్యంలో పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా శాలువాలతో సన్మానించారు. గ్రామ అభివృద్ధి, పరిశుభ్రతలో కార్మికుల పాత్ర ఎంతో కీలకం అని సర్పంచ్ బండి స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కామ బాపు, కారోబార్ ఎండి అజ్మత్ అలీ, పంచాయతీ కార్మికులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వీల్‌చైర్ సౌకర్యం లేక విద్యార్థిని ఓడించిన అధికారుల అలసత్వం

### బీజేపీ నేత గుండా ఉపేందర్‌రెడ్డి డిమాండ్.

పాలేరు మార్చి 15( ప్రజా కలం న్యూస్ )

కూసుమంచి మండల కేంద్రంలోని అంగవైకల్యాన్ని మనోధైర్యంతో జయించిన పదవ తరగతి విద్యార్థిని విద్యా కుసుమం రేణుకను అధికారుల నిర్లక్ష్యం ఓడించింది. తన తల్లి సహాయంతో పరీక్షా కేంద్రానికి చేరిన రేణుకకు వీల్‌చైర్ సౌకర్యం కల్పించకపోవడం, రెండో అంతస్తులో పరీక్షా మందిరానికి తీసుకెళ్లే సహాయకులు ఏర్పాటు చేయకపోవడం విస్మయాన్ని కలిగించింది.జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి పదవ తరగతి పరీక్షలకు పక్షపాటు ఏర్పాట్లు చేశారని చెప్పుకుంటున్నప్పటికీ, కూసుమంచి మండల కేంద్రంలో కొందరు అధికారుల పనితీరు విఫలమైంది. ఈ సంఘటనపై బీజేపీ జిల్లా నాయకుడు గుండా ఉపేందర్‌రెడ్డి తీవ్ర అసంతృ వ్యక్తం చేశారు."విద్యా కుసుమం రేణుక తన అంగవైకల్యాన్ని గుండె నిబ్బరంతో జయించింది. కానీ అధికారుల అలసత్వం ముందు ఓడిపోయింది. ఆమెకు వీల్‌చైర్ సౌకర్యం, పరీక్షా మందిరానికి పైకి–కిందికి తీసుకెళ్లే సహాయకులను వెంటనే ఏర్పాటు చేయాలి. జిల్లా కలెక్టర్, విద్యాధికారి దృష్టి పెట్టాలి" అని ఆయన డిమాండ్ చేశారు.ఈ సంఘటన పరీక్షా కేంద్రాల్లో అంగవైకల్య బాలికలకు అవసరమైన సౌకర్యాలపై ప్రశ్నలు లేవనెత్తింది.





## అహ్మద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ..

### పంపిణీ చేసిన బీజాన్ బీ కుటుంబ సభ్యులు అక్బర్ జానీ పాషా..

తల్లాడ మార్చి 15 ( ప్రజా కలం న్యూస్ ):

తల్లాడకు చెందిన షేక్. అహ్మద్ గారి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఆదివారం రంజాన్ తోఫా పంపిణీ చేశారు. అహ్మద్ గారి సతీమణి బీజాన్ బీ గారి కుటుంబ సభ్యులు షేక్. అక్బర్ జానీపాషా గార్ల చేతులమీదుగా ముస్లింలకు తోఫా అందించారు. తల్లాడ, నారాయణపురం, మల్లవరం, కొడవటిమెట్ట(రెడ్డిగూడెం), ఎన్టీఆర్ నగర్, వెంకటాపురం తదితర గ్రామాల్లో ఈ తోఫాను అందించారు. ఈ సందర్భంగా అక్బర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది అహ్మద్ గారి జ్ఞాపకార్థం ఖమ్మంలో నివాసం ఉంటున్న ప్రముఖ వ్యాపారవేత్త షేక్. ఖదీర్ పాషా గారి ఆధ్వర్యంలో తల్లాడ మండల ముస్లింలందరికి తోఫా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. స్వగ్రామానికి సేవ చేయాలనే దృక్పథంతో తండ్రి జ్ఞాపకార్థం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. పండుగను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు షేక్ అక్బర్, మస్తాన్, షేక్. ఈసూఫ్, ఎండి బహుదూర్, అన్వర్ పాషా, షరిబుద్దిన్, షేక్ మేహారాజ్, కమల్ పాషా, మౌలాలి, నాగులుమీరా, షేక్. ముస్తఫా, చిన్నా సైదా, సిలార్, తదితరులు పాల్గొన్నారు.



## హోటళ్లలో గృహ సిలిండర్ల అక్రమ వాడకం : 21 సిలిండర్లు స్వాధీనం, 6 కేసులు!

ఖమ్మం, మార్చి 15( ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం జిల్లా ఆదివారం పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, సిబ్బంది కొనిజెర్ల చాణక్య గ్యాస్ ఏజెన్సీ గోదామును




తనిఖీ చేశారు. డీలర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన అధికారి, రీఫిల్ సిలిండర్లను వినియోగదారుల సీనియారిటీ క్రమంలో మాత్రమే పంపిణీ చేయాలని, నిబంధనల ఉల్లంఘనలు చేయకూడదని హెచ్చరించారు.అదే సమయంలో, ఎన్టీఆర్ సర్కిల్‌లోని హోటళ్లు,



రెస్టారెంట్లపై ప్రత్యేక దాడులు నిర్వహించారు. వ్యాపార అవసరాలకు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను అక్రమంగా వాడుతున్నట్టు తేలడంతో, మొత్తం 21 దేశీయ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నేరానికి 6 హోటల్ యజమానులపై 6ఏ కేసులు నమోదు చేశారు. ఇటువంటి ఉల్లంఘనలను గుర్తించేందుకు మరింత కఠిన తనిఖీలు కొనసాగుతాయని అధికారి హెచ్చరించారు. చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి

## ముగ్గురు మైనర్ బాలికలపై లైంగిక దాడి

నాగర్ కర్నూలు : ప్రేమ పేరుతో పలువురు మైనర్ బాలికలను మోసం చేసి అఘాయిత్యాలకు ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థి పాల్పడ్డాడు. అఘాయిత్యాలను ఫోన్లో చిత్రీకరణ.. డబ్బు ఇవ్వాలని లేదంటే ఆ దృశ్యాలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తానని, వారి తల్లిదండ్రులకు కూడా పంపిస్తానని బెదిరింపులకు గురి చేసారు. కొత్తపల్లి, నాగర్ కర్నూల్, వనపర్తికి చెందిన ముగ్గురు తోటి ఇంటర్ బాలికలను ప్రేమ పేరుతో కీచకుడు లోబర్చుకున్నాడు. ఓ మైనర్ బాలిక గర్భం దాల్చగా.. కొల్లాపూర్లోని సాయి కృప ఆసుపత్రిలో ఆమెకు అబార్షన్ చేయించారు. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగింది. విద్యార్థి ఆగడాలను భరించలేక బాధితుల్లో ఓ విద్యార్థిని తన తల్లిదండ్రులు, బంధువులకు చెప్పుకొని ఏడ్వడంతో విషయం బైటకి పొక్కింది. బాధితురాలి తల్లిదండ్రులు ఆ బాలుడిని కొట్టి.. అతడి నుంచి ఫోన్ లాక్కుని, అనంతరం అతడిని, ఫోనును పోలీసులకు అప్పగించారు. పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేసి.. జువెనైల్ హోంకు తరలించారు. కొల్లాపూర్లోని సాయి కృప ఆసుపత్రికి చెందిన ఇద్దరు వైద్యులు, ఓ నర్సును రిమాండ్ కు పంపారు.

# ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు

### ప్రజా సేవలో ముందుండే నాయకుడు నామ: ఎమ్మెల్సీ తాత మధు

### ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు.






ఖమ్మం మర్చి 15(ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం ఆదివారం బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను ఆదివారం నాడు ఖమ్మం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తాత మధుసూదన్ కేక్ కట్ చేసి నామకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తాత మధు మాట్లాడుతూ నామ నాగేశ్వరరావుకు జిల్లా పార్టీ తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గత మూడు దశాబ్దాలుగా ప్రజా సేవలో నామ చేసిన కృషిని కొనియాడారు. ప్రజా జీవితంలో మరింత సేవ చేస్తూ, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం, కేటీఆర్ నాయకత్వంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నామ జన్మదిన వేడుకలు శనివారం అర్ధరాత్రి నుంచే ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాత్రి 12 గంటలు దాటగానే కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తూ నామకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలు ప్రాంతాల్లో యువకులు భారీ కేక్‌లను కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరిపారు. అలాగే ఆదివారం ఉదయం నుంచే పలు దేవాలయాల్లో నామ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. అనంతరం నామ క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ, పగడాల నరేందర్, మాజీ సర్పంచ్ మెంటెం రామారావు ఆధ్వర్యంలో ఖమ్మం జీవన్ సంధ్య వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని ఖమ్మం, సత్తుపల్లి, పాలేరు, వైరా, మధిర, కొత్తగూడెం, అశ్వారావుపేట తదితర నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణాలు, మండలాలు, గ్రామాల్లో కేక్ కటింగ్ కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో పండ్లు, ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. అనాథ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. పేదలకు భోజనం అందించేందుకు పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వైరా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నామ పుట్టిన రోజు సందర్భంగా ఇఫ్తార్ విందు కూడా ఏర్పాటు చేశారు. నామ నాగేశ్వరరావు రాజకీయాల్లోకి రాకముందు నుంచే ప్రజా సేవలో ముందుండే వ్యక్తి అని అభిమానులు తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా పలువురు నాయకులు స్మరించుకున్నారు. రాజకీయంగా మాత్రమే కాకుండా సామాజిక సేవలో కూడా నామ ముందుండి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన నాయకుడిగా నామ నాగేశ్వరరావు పేరు నిలిచిపోయిందని అభిమానులు అన్నారు. నామ నాగేశ్వరరావు ఆయురారోగ్యాలతో మరింత కాలం ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ అభిమానులు, శ్రేయోభిలాషులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ఖమ్మం నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, భాషాబోయిన వీరన్న, కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, తోట రామారావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, భాషాబోయిన వీరన్న, కనగాల వెంకట్రావు, నాయకులు బోజెడ్ల రాంమోహన్, పెనుగొండ ఏడుకొండలు, తన్నీరు రవి, ముత్యాల వెంకటఅప్పారావు, కోటి అనంతరాములు, బంకా మల్లయ్య, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, మందడపు వెంకటేశ్వరరావు, కోడె బాబు, కనగాల వెంకటేశ్వర్లు, నామ వెంకన్న, కొత్తపల్లి నాగార్జున, కోటేష్, బలుసు మురళి కృష్ణ, మహమ్మద్ రఫీ, మహిళా నాయకురాలు చిత్తారు ఇందుమతి, ఎమ్మెల్సీ తాత మధు పీఏ సుమంత్, మాజీ ఎంపీ నామ వ్యక్తిగత కార్యదర్శి గోపాళం నాగరాజు, యువ నాయకులు పాల్వంచ రాజేష్, తాళ్లూరి హరీష్ బాబు, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, పగడాల రవి, షారుఖ్, మునిగంటి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

## రఘునాథపాలెంరైతు వేదిక వద్ద రైతులకు వ్యవసాయ పనిముట్లు సాగు యంత్రాలను పంపిణీ చేసిన మంత్రి తుమ్మల...



రఘునాథపాలెం . మార్చి 15 (ప్రజా కలం న్యూస్)

ఆయిల్ పామ్ పంట సాగు వైపు రైతులు దృష్టి సారించాలి.... రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు వెలుగుమట్ల భూదాన్ భూములలో అర్హులైన పేదలకు సంపూర్ణ న్యాయం రఘునాథపాలెం రైతువేదిక వద్ద రైతులకు వ్యవసాయ పనిముట్లు, సాగు యంత్రాలను పంపిణీ చేసిన మంత్రి తుమ్మల ఆయిల్ పామ్ పంట సాగు వైపు రైతులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,హాఆదివారం రఘునాథపాలెం రైతు వేదిక వద్ద లబ్ధిదారులకు వ్యవసాయ పనిముట్లు, వ్యవసాయ సాగు యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ,తుమ్మల నాగేశ్వర రావు , మాట్లాడుతూ గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు పాలన పరిధిలో పట్టు సాధించాలని, వ్యవసాయం, పారిశుద్ధ్యం, కరెంట్ వంటి అన్ని రంగాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి దృష్టి సారించాలని సూచించారు. ప్రజలను చైతన్యవంతం చేస్తూ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యామ్నాయ పంట ఆయిల్ పామ్ సాగు చేయాలని అన్నారు. ఈ నెల 22న సిద్దిపేట జిల్లాలో నర్మెట్టలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభించడం జరుగుతుందని, రాబోయే నెలాఖరు నాటికి కొణిజర్ల మండలంలో గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రైతులకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ తోటలో అంతర్ పంటగా వరి కూడా సాగు చేసుకోవచ్చని మంత్రి అన్నారు. రాబోయే బడ్జెట్ నుంచి వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రైతు తనకు నచ్చిన పనిముట్టు నచ్చిన కంపెనీ నుంచి కొనుగోలు చేస్తే సబ్సిడీ నేరుగా రైతుల ఖాతాలో జమ చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. రఘునాథపాలెం మండలంలోని చెరువులను నింపుతామని, భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని అన్నారు. కృష్ణ, గోదావరి జలాలు మండలానికి వస్తున్నందున రైతులు పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని అన్నారు. రఘునాథపాలెం మండలం ఏర్పాటు, స్వామి నారాయణ పాఠశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్, ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటులో తాను కీలక పాత్ర పోషించానని అన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములలో ఇంకా ఎవరైనా బాధితులు ఉన్నా, వైద్య కళాశాల, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఇతర ప్రభుత్వ పనులలో ఇండ్లు కోల్పోయిన నిరుపేదలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి అందిస్తామని అన్నారు. అభివృద్ధి పనులలో భాగంగా నిరుపేదలు ఇండ్లు కోల్పోతే వెంటనే ప్రత్యామ్నాయ ఇంటి స్థలం అందించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని లేని పక్షంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని మంత్రి అన్నారు. 2019 నుంచి ఖమ్మంలో భూ ఆక్రమణలు పెరిగిపోయాయని అన్నారు. వెలుగుమట్ల లో పేదల ముసుగులో ఉన్న మాఫియా పేదలను ముందు పెట్టి అధికారులను రానివ్వకుండా దౌర్జన్యాలు చేశారని తెలిపారు. వెలుగుమట్ల ఘటనలో విచారణ చేయించి అర్హులైన పేదలకు అక్కడే స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, మరి కొంతమంది పేదలకు వారి ఊర్లలో స్థలం ఉంటే అక్కడ ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. వెలుగుమట్ల వద్ద విద్యుత్ సరఫరా, త్రాగునీటి సరఫరా వంటి మౌళిక వసతుల కల్పన పనులు కూడా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన కాలనీగా వెలుగుమట్ల కాలనీని తీర్చిదిద్దుతామని, రాబోయే డిసెంబర్ 9న సీఎం రేవంత్ చేతుల మీదుగా కాలనీ ప్రారంభిస్తామని అన్నారు. ఫేక్ డాక్యుమెంట్ సృష్టించి భూదాన్ భూములు ఆక్రమణ చేశారని వాటిని స్వాధీనం చేసుకోవాలని కోర్టు, సిసిఎల్ఏ ఇచ్చిన ఆదేశాల మేరకు అక్కడ కూల్చివేతలు చేపట్టామని అన్నారు. పేదలకు ఎక్కడా అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు.


అభివృద్ధి పనులు చేసే సమయంలో కొంత మంది భూములు కోల్పోవాల్సి వస్తుందని, రైతులకు మెరుగైన పరిహారం అందిస్తామని అన్నారు. అభివృద్ధి పనులు పూర్తి చేస్తే మనకు ఉన్న భూముల విలువ కొన్ని రెట్లు పెరుగుతుందని అన్నారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ దేశానికి రైతు వెన్నెముక అని చెబుతున్నప్పటికీ పిల్లలు ఎవరు భవిష్యత్తులో రైతులు కావాలని ఆకాంక్షించడం లేదని, వ్యవసాయాన్ని లాభసాటి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. యాంత్రీకరణ చేయడం ద్వారా ఆధునిక సాగు పద్ధతుల్లో వ్యవసాయం చేస్తే మంచి లాభాలు వస్తాయని అన్నారు. రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం క్రింద మంచి సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. సామూహికంగా అందరూ రైతులకు ఉపయోగపడే భారీ యంత్రాలను కస్టం సెంటర్ ద్వారా అందుబాటులో పెట్టాలని అన్నారు. అంతకుముందు మంత్రి ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ సాగు యంత్రాలు, ట్రాక్టర్ లు, స్ట్రా బాలేర్, పవర్ ఆపరేటెడ్ స్ప్రేయర్, వ్యవసాయ డ్రోన్లు, రోటోవేటర్లు, బ్రష్ కట్టర్ లు సబ్సిడీతో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లు హన్మంత రావు, మత్కేపల్లి వెంకటేశ్వర రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, కొనిజర్ల తహసీల్దార్ అరుణ, స్థానిక సర్పంచ్ గాజుల కృష్ణరావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## శిక్షణ ను సద్వినియోగం చేసుకొని జనగణన పకడ్బందీగా చేపట్టాలి -ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.

ఖమ్మం, మార్చి 15(ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం శిక్షణ ను సద్వినియోగం చేసుకొని, జనగణన-2027 ను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ప్రధాన గణన అధికారి అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులకు చేపట్టిన 3 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జనగణన సమాచారం వివిధ పథకాల రూపకల్పన, నియోజకవర్గాల పునర్విభజన, ఓటరు నమోదు ప్రక్రియ లో ఎంతో కీలకమని అన్నారు. జనగణన ఎన్యుమరేషన్ బ్లాక్ ఎంపిక




ప్రక్రియ చేయాలన్నారు. జనగణన లో తొలిసారిగా డిజిటల్ ఆధారంగా గణన ప్రక్రియ, పౌరులు వెబ్ ఆధారంగా తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకొనే అవకాశాన్ని కల్పించాలని కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో ఇండ్ల జాబితా ప్రక్రియ ను 11 మే, 2026 నుండి 9 జూన్, 2026 వరకు, రెండవ దశలో జనగణన ఫిబ్రవరి, 2027 నెలలో జరుగునని కలెక్టర్ అన్నారు. శిక్షణ లో ఛార్జ్ అధికారులైన తహశీల్దార్లు, అదనపు ఛార్జ్ అధికారులైన మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మునిసిపల్ పరిధిలోని మునిసిపల్ కమిషనర్లు, మేనేజర్లు హాజరుకాగా, డైరెక్టరేట్ జనగణన విభాగం సంయుక్త సంచాలకులు శ్రీకాంత్, మాస్టర్ ట్రైనర్ రవికుమార్ శిక్షణ ను ఇవ్వనున్నారు. శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా గణనాధికారి ఏ. శ్రీనివాస్ ఏ. శ్రీనివాస్ సమన్వయం చేస్తూ, జనగణన యొక్క ప్రాముఖ్యత, ఇందులో వివిధ అధికారుల పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో నిర్ణయాత్మక శక్తిగా ఆర్యవైశ్యులు

హైదరాబాద్ : ఆర్యవైశ్యులు రాజకీయాలను, జయాపజయాలను ప్రభావితం చేయగల నిర్ణయాత్మక శక్తులని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. వారు రాజకీయాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో వాసవి మహాశక్తి మహోత్సవం పేరిట 'వాసవి మాత పారాయణం' ఈనెల 22న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్నారు. 21 వేల పైచిలుకు భక్తులతో నిర్వహించే ఈ కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఎక్కనుంది. వాసవి మాత పారాయణం కార్యక్రమా నికి సంబంధించిన ముందస్తు పరిచయ కార్యక్రమం బంజారాహిల్స్‌ని ఓ హోటల్లో జరిగింది. మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమం లోగో, పోస్టర్ను ఆవిష్కరించారు. ఐఅండ్‌పీఆర్ కమిషనర్ సీహెచ్ ప్రియాంక మాట్లాడుతూ.. వాసవి మహాశక్తి మహోత్సవం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తా మాట్లాడుతూ.. 21 వేల మందితో నిర్వహించే సామూహిక పారాయణానికి వైశ్యులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

# హాట్ హాట్ 'హరీస్'

- ఎన్నో పోషకాల గని హరీస్
- గుమగుమలతో నోరూరిస్తున్న వంటకం
- ఒకప్పుడు హైదరాబాదులోనే లభించేది
- ఇప్పుడు అన్ని ప్రాంతాల్లో హరీస్ లభ్యం
- జిల్లాలో జోరుగా కొనసాగుతున్న అమ్మకాలు

ప్రజా కలం ప్రత్యేకం..








రంజాన్ స్పెషల్ వంటకం హరీస్.. ఉపవాస దీక్షకులకు బలమైన ఆహారం హరీస్.. రంజాన్ నెల మొత్తం హరీస్ గుమగుమలా డుతుంది.. జగిత్యాల జిల్లా కేంద్రంతో పాటు ఆయా పట్టణాలలో హరీస్ నోరూరిస్తున్నది పోషకాల గనిగా హరీస్ వంటకం నిలుస్తోంది.

రంజాన్ నెల ముస్లిం సోదరులకు పవిత్రమైన మాసం. రంజాన్ నెలలో ముస్లిం సోదరులు 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు కొనసాగిస్తారు. సూర్యోదయానికి ముందు మితాహారం భుజించి తిరిగి సూర్యాస్తమయం అయ్యే వరకు పచ్చి నీళ్లు ముట్టుకోకుండా తమ తమ వృత్తుల్లో కొనసాగుతూ ఉపవాస దీక్షలో ఉంటారు. ఈ నేపథ్యంలో ఉపవాస దీక్ష విరమణానంతరం ముస్లిం సోదరులు అత్యంత ఇష్టపడి ఆరగించే వంటకం హరీస్. హరీస్ పోషకాల గని అని చెప్పవచ్చు.

**జగిత్యాల ప్రతినిధి మార్చి 15 (ప్రజా కలం ప్రతినిధి)**

రంజాన్ స్పెషల్ వంటకం హరీస్.. ఉపవాస దీక్షకులకు బలమైన ఆహారం హరీస్.. రంజాన్ నెల మొత్తం హరీస్ గుమగుమలా డుతుంది.. జగిత్యాల జిల్లా కేంద్రంతో పాటు ఆయా పట్టణాలలో హరీస్ నోరూరిస్తున్నది పోషకాల గనిగా హరీస్ వంటకం నిలుస్తోంది. రంజాన్ నెల ముస్లిం సోదరులకు పవిత్రమైన మాసం. రంజాన్ నెలలో ముస్లిం సోదరులు 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు కొనసాగిస్తారు. సూర్యోదయానికి ముందు మితాహారం భుజించి తిరిగి సూర్యాస్తమయం అయ్యే వరకు పచ్చి నీళ్లు ముట్టుకోకుండా తమ తమ వృత్తుల్లో కొనసాగుతూ ఉపవాస దీక్షలో ఉంటారు. ఈ నేపథ్యంలో ఉపవాస దీక్ష విరమణానంతరం ముస్లిం సోదరులు అత్యంత ఇష్టపడి ఆరగించే వంటకం హరీస్. హరీస్ పోషకాల గని అని చెప్పవచ్చు.

## పోషకాల గని హరీస్...

ఈ వంటకం తయారీకి ఉపయోగించే దినుసులు ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయి. అంతేకాకుండా ఉపవాస దీక్షలో ఉండి నీరసించి పోతున్న శరీరానికి సత్వర



శక్తినిచ్చే బలమైన ఆహారం. గోధుమలు, మినపప్పు, పెసరపప్పు శనగపప్పులను గ్రైండ్ చేసి రవ్వగా మార్చి ఈ వంటకం తయారీలో వినియోగిస్తారు. వీటితో పాటు ప్రకృతి సిద్ధంగా లభించే దినుసులు లవంగాలు, యాలకులు దాల్చిన చెక్క, షాజీరా, బిర్యానీ ఆకు, అల్లం, వెల్లుల్లి, ధనియాల పొడి, ఉల్లిపాయలు, కొత్తిమీర పుదీనాలతో పాటు కారం, ఉప్పు, పసుపు, నెయ్యి, నూనెల మిశ్రమాలను ఫ్రెష్ చికెన్ కు గాని మటన్ కు గాని చేర్చి బాగా ఉడికించి ఈ ప్రత్యేక వంటకాన్ని తయారు చేస్తారు. ప్రత్యేకంగా తయారు చేసిన బట్టి అంటే బొగ్గుల పొయ్యిపై గంటలకొద్దీ ఉడికించి గుమగుమలు వెదజల్లే వరకు ఉంచి తయారు చేస్తారు. రంజాన్ నెల ప్రారంభం కంటే ముందే ఈ వంటకం తయారీకి ఏర్పాట్లను సిద్ధం చేసుకుంటారు. రంజాన్ నెల మొదటి రోజు నుండి ఈ ఘుమఘుమల ప్రత్యేక వంటకాన్ని తయారు చేస్తారు. ఒకప్పుడు హైదరాబాదు వంటి నగరాలకు పరిమితమైన ఈ వంటకం తయారీ ప్రస్తుతం జగిత్యాల జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో విరివిగా అందుబాటులోకి వచ్చింది.

## ప్రధాన కూడళ్ళలో తాత్కాలిక హోటళ్లు

జగిత్యాల జిల్లాలోని ఆయా పట్టణాలు మండల కేంద్రాల్లోని పలు కూడళ్లలో ఈ ప్రత్యేక వంటకం తయారు చేసి వినియోగదారులకు అందిస్తున్నారు. ఆయా కేంద్రాల వద్ద ప్రత్యేక పొయ్యి ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించి వినియోగదారులు ఆకట్టుకునే విధంగా ఈ గుమగుమలు వంటకాన్ని తయారు చేసి విక్రయిస్తున్నారు. చికెన్, మటన్ తో



రెండు రకాల ఈ ప్రత్యేక వంటకాన్ని హరీస్ ప్రియులు లొట్టలు వేసుకుంటూ మరి ఆరగిస్తున్నారు. బలవర్ధకమైన ఆహారం కావడంతో కేవలం ముస్లింలు మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలు ఇష్టపడి కొనుగోలు చేసుకొని తింటుండడం విశేషం.

## హరీస్ తయారీకి స్పెషల్ మాస్టర్లు

రంజాన్ వచ్చిందంటే హరీస్ కోసం ఎదురు చూసే వారు ఎందరో ఉన్నారు. దీని తయారీకి ప్రత్యేకంగా అనుభవం కలిగిన ఇద్దరు మాస్టర్లను ప్రత్యేకంగా నియమించి తయారు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఒక ప్లేటు హరీస్ తింటే కడుపు నిండి పోతుందని, శరీరానికి సత్వర శక్తి వస్తుందని తెలిపారు.

## హరీస్ అంటే ఏంటి...?

మటన్, చికెన్ తో హరీస్ తయారు చేస్తారు. చూసేందుకు పేస్ట్ లాగా మెత్తగా ఉంటుంది. ఇందులో ఉపయోగించే పదార్థాలన్నింటిలోనూ పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. గోధుమలు, నెయ్యి, అల్లం, వెల్లుల్లి పేస్ట్, పసుపు, శనగపప్పు, మినపప్పు, వేస్తారు. ఇవే కాదు మసాలా కోసం ధనియాలు, జీలకర్ర, వాము, దాల్చిన చెక్క, యాలకులు, లవంగాలు, నల్ల మిరియాలు, కుంకుమ పువ్వు, బెల్లంతో పాటు డ్రై ఫ్రూట్స్ పిస్తా, జీడిపప్పు, అంజీరా, బాదం పప్పు వేస్తారు. గ్రేవీగా ఉండే వేడి వేడి హరిస్ చూస్తే ఎవరికైనా నోరూరిపోతుంది. దాని మీద కొత్తిమీర, ఫ్రైడ్ ఉల్లిపాయలు, నిమ్మకాయ ముక్క వేసి గార్నిష్ చేసి ఇస్తారు.

## ఎలా తయారు చేస్తారు?

హరీస్ చేసేందుకు ఎక్కువ సమయం పడుతుంది. గోధుమలు, పప్పులు రాత్రంతా నానబెట్టి బాగా ఉడికించుకుని పెట్టుకోవాలి. మటన్ కూడా ఖైమా లాగా చేసుకుని ఉడికించుకోవాలి. అన్ని రకాల మసాలాలు వేసిన తర్వాత గ్రేవీ మాదిరిగా రావడం కోసం బాగా ఉడికిస్తారు. ఎంత ఎక్కువగా ఉడికిస్తే రుచి అంత అద్భుతంగా ఉంటుంది. సన్నని మంట మీద ఉడికించడం వల్ల హలీమ్ వండటానికి కనీసం 6-7 గంటల సమయం పడుతుంది.

## అధిక శక్తిని ఇచ్చే హరీస్

కేలరీలు అధికంగా ఉండే హరీస్ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఇది తక్షణమే శరీరానికి శక్తినిస్తుంది. ఇందులోని పీచు పదార్థం కారణంగా నెమ్మదిగా జీర్ణం అవుతుంది. అందువల్ల పొట్ట ఎక్కువ సేపు నిండుగా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. ఇందులో డ్రై ఫ్రూట్స్ చేర్చడం వల్ల శరీరానికి చాలా మేలు చేస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా అందుతాయి. మటన్, డ్రై ఫ్రూట్స్ ప్రోటీన్ అధికంగా ఉన్న ఆహారం. అంతే కాకుండా గోధుమలు ఉపయోగించడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరుని మెరుగుపరుస్తుంది. దీని తయారీకి ఉపయోగించే మసాలా దినుసుల్లో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. అధిక రక్తపోటు, కిడ్నీ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. మధుమేహంతో బాధపడే వారికి చక్కని ఆహారమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

## హరీస్ ఎంతో ప్రత్యేకం

**-మహమ్మద్ సద్దాం హరీష్ దుకాణం నిర్వాహకుడు మెట్‌పల్లి**

రంజాన్ పండుగకు హరీస్ ఎంతో ప్రత్యేకం. 30 రోజుల పాటు కఠిన ఉపవాసం ఉండే వారికి హరీస్ ఒక బలవర్ధకమైన ఆహారం. మటన్, చికెన్ లతో చేస్తారు కాబట్టి తినడానికి ఎంతో రుచికరంగా ఉంటుంది. ఒకప్పుడు హైదరాబాదులో మాత్రమే దొరికేది. ఇప్పుడు అన్ని ప్రాంతాల్లో లభిస్తుంది. మెట్ పల్లి పట్టణంలో ఎన్నో ఏళ్లుగా హరీస్ విక్రయాలు జరుగుతున్నాయి. ఇక్కడి ప్రజలు ఎంతో ఇష్టంగా తింటారు.

## గిరాకీ బాగుంది

**-మొహమ్మద్ ఫసి, హరీస్ దుకాణం నిర్వాహకులు, మెట్‌పల్లి**

గత కొన్నేళ్లుగా పట్టణంలో హరీస్ తయారుచేస్తూ విక్రయిస్తున్నాము. వినియోగదారులు మమ్మల్ని ఆదరిస్తున్నారు. ఎంతో రుచికరంగా ఉండే హరీస్ ను తినడానికి ప్రజలు ముందుకు వస్తున్నారు. కేవలం ముస్లిం మైనార్టీలే కాకుండా అన్ని వర్గాల ప్రజలు హరీస్ ను తినడానికి ఆసక్తి చూపుతున్నారు. వినియోగదారుల అభివృద్ధికి తగ్గట్టుగా హరీస్ ను తయారు చేస్తున్నాము.

## ఇష్టంగా తింటారు

**-హైమద్ హరీస్ దుకాణం నిర్వాహకుడు.. మెట్ పల్లి**

రంజాన్ మాసంలో చేసే రోజా అనంతరం నిర్వహించే ఇఫ్తార్ విందులో నోరూరించే రంజాన్ వంటకాలను ఇష్టంగా తింటారు. పిండి వంటలు, శాఖాహార వంటకాలతో పాటు మాంసహార వంటకాలు ఎక్కువగా ఇష్టపడుతారు. ఖర్జూరలతో ఉపవాస దీక్షలను వదిలి ఆ తరువాత అన్ని రకాల పండ్లను అనంతరం వేడి, వేడి హాలీం తింటారు. రోజంతా కఠోర దీక్షలు చేసే ముస్లింలు హరీస్ తినడంతో ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగకరం.













Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com